


www.aksharamtelugudaily.com

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 21 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 207 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జీవో 317పై నివేదిక

మంత్రివర్గ ఉపసంఘం.. ముఖ్యమంత్రికి అందజేత



# రిస్క్ చేస్తేనే.. సక్సెస్ సాధ్యం : రేవంత్



**హైదరాబాద్, అక్టోబర్ 20 (అక్షరం న్యూస్)**

ఎంతటి గొప్ప నాయకుడికైనా ధైర్యం చాలా ముఖ్యం, గొప్ప పనుల్లో రిస్క్ తప్పదు, రిస్క్ తీసుకోకుండా ఫలితం సాధించలేమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో ఆదివారం ఐఎస్‌బీ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ ద్వారా మీ అందరిని కలిసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ ఏడాది ఐఎస్‌బీ ఎంచుకున్న లీడర్ షిప్‌ఇన్ న్యూ ఇండియా థీమ్ అంశంపై తన ఆలోచనలను పంచుకున్నారు. రిస్క్ లేకుండా ఏదీ సాధించలేం..ఐఎస్‌బీలో అసాధారణ విద్యార్థులు చదువుతున్నారని, అందరూ తెలివిగల వారేనని ప్రశంసించారు. ఈ సందర్బంగా నాయకత్వ లక్షణాలను వివరిస్తూ.. తన జీవితంలో రాజకీయాల నుంచి నాయకత్వం గురించి నేర్చుకున్నానని సీఎం రేవంత్ తెలిపారు. నాయకత్వానికి తెలివితేటలు, నైపుణ్యం, కష్టపడి పనిచేసే తత్వం అవసరమని.. వీటితో పాటు కొన్నిసార్లు అదృష్టం కూడా అవసరమన్నారు. కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన వారసత్వం ఉంది. మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి గొప్ప నాయకులే ఇందుకు ఓ ఉదాహరణ అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీకే ఈ నాయకత్వ వారసత్వం ఉందన్నారు. గొప్ప పనుల్లో నిమగ్నం కావాలంటే రిస్క్ తీసుకోవాల్సిందేనని.. రిస్క్ తీసుకోకుండా ఏ ఫలితం సాధించలేమని సీఎం స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి
# మోసపోకండి

నిరుద్యోగులకు మంత్రి సీతక్క విజ్ఞప్తి



**తెలంగాణ కేసరి, వరంగల్ అక్టోబర్ 20**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా భవన్ కంచెలు తొలిగించామని.. పకడ్బందీగా పరీక్షల నిర్వహణ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని మంత్రి సీతక్క అన్నారు. పదేళ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను మేం అధికారంలోకి రాగానే భర్తీ చేశామన్నారు. 15 వేల పోలీస్ ఉద్యోగాలు, 1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ

## రియల్ వెంచర్లకు అన్ని అనుమతులు ఉంటే
# కూల్చబోం




**హైదరాబాద్, అక్టోబర్ 20 (అక్షరం న్యూస్)**

హైడ్రా విషయంలో హైదరాబాద్ నగరంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. చట్టబద్దమైన అన్ని అనుమతులున్న రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఎలాంటి భయం అక్కర్లేదన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సద్భావన యాత్రలో మాట్లాడుతూ హైడ్రా విషయాన్ని ప్రస్తావించిన విషయాన్ని తెలిపారు. చెల్లుబాటు అయ్యే అన్ని అనుమతులున్న నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లబోదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని, ఆ ఆదేశాలకు హైడ్రా కట్టుబడి

# రెచ్చిపోయిన ఉగ్రమూకలు
## ఆరుగురు పౌరులు మృతి

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రమూకలు మరోసారి రెచ్చిపోయాయి. గాందర్‌బల్ జిల్లాలోని సోన్‌మార్గ్ ప్రాంతంలో ఓ సొరంగ మార్గం నిర్మాణ ప్రదేశంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓ వైద్యుడు, ఐదుగురు వలస కార్మికులు మృతి చెందారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న భద్రతాబలగాలు ఘటనాస్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించాయి. ఈ దాడిని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. ఇదో పిరికిపంద చర్యగా పేర్కొన్నారు.'సోన్‌మార్గ్ ప్రాంతంలో స్థానికేతర కార్మికులపై దాడి దిగ్భ్రాంతికరం. ఇది దారుణ ఘటన. బాధితులు కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పనిచేస్తున్నారు. నిరాయుధులైన అమాయకులపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అని ఒమర్ అబ్దుల్లా ట్వీట్ చేశారు.



## పక్షాల ట్రాప్‌లో పడితే
# నష్టపోయేది మీరే

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



## 'అయోధ్య' కేసు పరిష్కారానికి అప్పట్లో
# దేవుడిని ప్రార్థించా

: సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్



## బీఆర్ఎస్ హయాంలో రూ.25వేల కోట్ల
# దుర్వినియోగం

సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు: తుమ్మల



# జీవో 317పై నివేదిక

మంత్రి దామోదర ఆధ్వర్యంలో రూపొందించిన

స్పౌజ్, మ్యూచువల్, మెడికల్ కేసులకు గ్రీన్ సిగ్నల్?

26న జరిగే మంత్రిమండలి భేటీలో నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): కొత్త జోన్లకు అనుగుణంగా ఉద్యోగాలు, ఉద్యోగుల సర్దుబాటుకు సంబంధించిన జీవో నంబరు 317పై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ప్రభుత్వానికి తన నివేదిక సమర్పించింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరరాజనర్సింహ ఆధ్వర్యంలోని ఈ కమిటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం కలిసి నివేదికను సీల్డు కవర్‌లో అందజేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత జీవో నంబరు 317లోని సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 26న మంత్రి వర్గ ఉప సంఘాన్ని నియమించింది. మంత్రి దామోదర అధ్యక్షతన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉన్న ఈ కమిటీ.. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వారు, మేధావులతో చర్చలు జరిపింది.

అలాగే, ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ విధానాల ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయుల అభ్యంతరాలు, వినతులు స్వీకరించింది. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న మంత్రివర్గ ఉపసంఘం తన నివేదికలో ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. ముఖ్యంగా స్పౌజ్, మ్యూచువల్, మెడికల్ గ్రౌండ్ కేసులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వారం పది రోజుల్లో ఈ తరహా కేసులను వారివారి స్థానాలకు బదిలీ చేసే అవకాశాలున్నాయి. అలాగే, కొన్ని మండలాలు జిల్లాల పరి?ధి మారడంతో తలెత్తిన లోకల్, నాన్ లోకల్ సమస్యపై ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకోవాలని క్యాబినెట్ సబ్ కమిటీ సూచించినట్టు సమాచారం. వచ్చే శనివారం(26వ తేదీ) మంత్రిమండలి సమావేశంలో ఈ నివేదికపై చర్చించి ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

జీవో నంబరు 317 నేపథ్యం...

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తర్వాత నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పది జిల్లాలను 33 జిల్లాలుగా చేసింది. ఆయా జిల్లాల్లో పాలనా వ్యవహారాల కోసం వర్క్ టూ ఆర్డర్ కింద ఉద్యోగులను కేటాయించినా.. శాశ్వత కేటాయింపులు చేయలేదు. 2018 ఎన్నికలకు ముందు ప్రభుత్వ కొలువుల కేటాయింపులో కొత్త జోనల్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణలోని పది జిల్లాలు కలిపి జోన్5, జోన్ 6 కింద ఉండేవి. కానీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి జిల్లాల సంఖ్య పెరిగిన తర్వాత రాష్ట్రం మొత్తాన్ని ఏడు జోన్లుగా, రెండు మల్టీ జోన్లుగా చేశారు. దీనికి కేంద్రం 2021లో ఆమోదం తెలిపింది.

అలాగే జిల్లాలు, జోన్లు, మల్టీజోన్లుగా మూడంచెల కేడర్లను రాష్ట్ర ప్రభుత్వ, స్థానిక సంస్థల పోస్టులను కేటాయిస్తూ సర్కారు జీవో జారీ చేసింది. కొత్త జోన్ల వ్యవస్థ ఏర్పాటుకావడంతో వాటికి ఉద్యోగాలను, ఉద్యోగులను సర్దుబాటు చేసే ప్రక్రియలో భాగంగా 2021 డిసెంబరు 6న జీవో నంబరు 317ను విడుదల చేశారు. పాత జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లలోని ఉద్యోగులు, ఆ పాత జిల్లాల పరి?ధిలోని కొత్త జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లలో తాము కావాలనుకున్న స్థానానికి వెళ్లేందుకు అవకాశం ఇచ్చారు.

ఉద్యోగులు ఇచ్చిన ఆప్షన్స్ మేరకు సీనియారిటీ ప్రకారం అక్కడున్న ఖాళీల ఆధారంగా ఉద్యోగులను బదిలీ చేశారు. అయితే, ఏదైనా జిల్లాలో తగినన్ని ఖాళీలు లేకపోతే.. ఆ జిల్లాకు ఆప్షన్ ఇచ్చినప్పటికీ ఖాళీలు ఉన్న మరో జిల్లాకు ఉద్యోగులను బదిలీ చేశారు. దీంతో స్థానికత, స్పౌజ్ కోటా తదితర అంశాలు తెరపైకి రాగా జీవీ317కి వ్యతిరేకంగా ఉద్యోగులు ఆందోళనలు చేశారు. ఈ క్రమంలో తాము అధికారంలోకి వస్తే జీవో 317 బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రేవంత్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపసంఘాన్ని వేశారు.

# అనుమతులుంటే.. కూల్చం!

## సీఎం ఆదేశాలను అమలు చేస్తాం
## హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రకటన
## ముఖ్యమంత్రి ప్రకటన నేపథ్యంలో స్పష్టత
## అనుమతుల్లేని వాటినే కూల్చామని వెల్లడి



హైదరాబాద్ సిటీ, అక్టోబరు 20: భవన నిర్మాణాలకు సంబంధించిన సంస్థల నుంచి అనుమతి(చెల్లుబాటయ్యే అనుమతి) తీసుకొని చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అన్ని రకాల అనుమతులు పొంది నిర్మించిన నిర్మాణాలకు కూల్చివేతల భయం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం చేసిన వ్యాఖ్యలపై హైడ్రా కమిషనర్ స్పష్టతనిచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉందని ఆదివారం ఓ ప్రకటన చేశారు. చెరువుల పక్కనున్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తుందని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం జరుగుతుండడంతో కొనుగోలుదారులు ఆందోళనకు గురువుతున్నారని పేర్కొన్నారు.

ఇప్పటిదాకా హైడ్రా కూల్చేసిన నిర్మాణాలన్నీ అనుమతులు లేకుండా నిర్మించినవేనని చెప్పారు. దుండిగల్, మల్లంపేట, అమీన్‌పూర్‌లో అనుమతులు ఇచ్చిన అనంతరం అవి ప్రభుత్వ స్థలాలని తెలిసి వాటిని రద్దు చేశారని, కానీ డెవలపర్లు నిర్మాణాలు చేపట్టి విక్రయించడంతో కూల్చివేశామని వివరించారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో ప్రజలు నివసిస్తోన్న భవనాల జోలికి వెళ్లమని గతంలోనే చెప్పామని గుర్తు చేశారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో చెల్లుబాటయ్యే అనుమతులతో నిర్మిస్తోన్న భవనాలను ఇక నుంచి కూల్చేది లేదని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా చేపడుతోన్న నిర్మాణాల విషయంలో మాత్రం చట్ట ప్రకారం వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.
చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలకు ప్రభుత్వ విభాగాలు ఇకపై అనుమతులివ్వకుండా చూస్తామని, కొత్త నిర్మాణాలు రాకుండా నిఘా పెడతామని తెలిపారు. అక్రమ నిర్మాణాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరుగుతోందని, సమగ్ర వివరాల సేకరణ అనంతరం తదుపరి చర్యలుంటాయని రంగనాథ్ చెప్పారు. కాగా, చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో హైడ్రా కూల్చివేసిన భవనాల్లో అధిక భాగం డెవలపర్లు నిర్మించి సాధారణ పౌరులకు విక్రయించినవే. ఇందులో కొన్ని అనుమతులు ఉన్నవి కాగా.. ఇంకొన్ని అనుమతులిచ్చి అనంతరం రద్దు చేసినవి. కొన్ని నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేవు.

ఇందులో అనుమతులున్న భవనాలను హైడ్రా కూల్చివేయడంతో సామాన్యులు తీవ్రంగా నష్టపోయారు. అయితే, చెరువుల వద్ద ఉన్నా అనుమతులుంటే ఆ నిర్మాణాలను కూల్చమని హైడ్రా తాజాగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో గతంలో పర్మిషన్ ఉన్నా కూల్చివేతలు చేపట్టడంతో నష్టపోయిన సామాన్యుల పరిస్థితి ఏంటి ? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. నిజానికి ఏదైనా నిర్మాణానికి అనుమతులిచ్చి రద్దు చేస్తే... నిర్మాణ పనులు జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే. కానీ, నిర్మాణదారులతో కుమ్మక్కైన అధికారులు అటు వైపు కన్నెత్తి చూడలేదు. దీంతో అనుమతుల రద్దు సంగతి తెలియక, పాత పత్రాలను చూసి ఇళ్లు కొనుగోళ్లు చేసిన వారు ఇప్పుడు నష్టపోయారు. ఈ బాధితుల అంశంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**ఇదో ఉద్యమంలా సాగాలి.. అప్పుడే అవినీతి అంతం.. పరివార్‌వాదంతో దేశానికి ముప్పు: మోదీ**
**వారాణసిలో శంకర నేత్రాలయం ప్రారంభం**
**ఎన్‌డీఏ అంటే.. 'నరేంద్ర దామోదర్‌దాస్ కా అనుశాసన్': శంకరాచార్య**



వారాణసి, అక్టోబరు 20: దేశంలో కుటుంబ వారసత్వ రాజకీయాలు ఉండడం మంచిది కాదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అందువల్ల రాజకీయ నేపథ్యంలేని కుటుంబాలకు చెందిన యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. 'రాజకీయ వంశాలు' దేశ యువతకు నష్టం కలిగించాయని విమర్శించారు. ఆదివారం వారాణసిలో కంచిపీఠం నెలకొల్పిన ఆర్‌జే శంకర నేత్ర వైద్యశాలను ప్రారంభించడంతో పాటు, రూ.6,700 కోట్లతో చేపట్టిన వివిధ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "పరివార్‌వాదులతో దేశానికి పెద్ద ముప్పు ఉంది. యువతకు అవకాశాలు ఇవ్వడంలో వారికి నమ్మకం లేదు. అందువల్లనే రాజకీయ నేపథ్యంలేని కుటుంబాలకు చెందిన లక్ష మంది యువత రాజకీయాల్లో పాల్గొనాలని ఎర్రకోట నుంచి పిలుపునిచ్చాను.
దేశ రాజకీయాలను మార్చేందుకు, అవినీతిని, పరివార్‌వాద సిద్ధాంతాన్ని నిర్మూలించేందుకు దీన్ని ఉద్యమంలా చేపట్టాలి" అని అన్నారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు ఆశ్రిత పక్షపాతాన్ని పోషిస్తున్నాయని విమర్శించారు. గతంలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు పత్రికల్లో పతాక శీర్షికలుగా ఉండేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని చెప్పారు. కాగా, ఈ సమావేశంలో కంచి కామకోటి పీఠం శంకరాచార్య జగద్గురు విజయేంద్ర సరస్వతి స్వామి ప్రసంగిస్తూ ప్రధాని మోదీ, ఎన్‌డీఏలను దేవుడు అనుగ్రహించాడని అన్నారు.
ఎన్‌డీఏ అంటే 'నరేంద్ర దామోదర్‌దాస్ కా అనుశాసన్' (నరేంద్ర దామోదర్‌దాస్ పరిపాలన) అని అభివర్ణించారు. తొలుత సంస్కృతంలో ప్రసంగాన్ని ప్రారంభించిన శంకరాచార్య మోదీ ప్రభుత్వ పనితీరును ప్రశంసించారు. అందరి సంక్షేమానికి కృషి చేస్తూ ప్రపంచంలోనే ఆదర్శ ప్రభుత్వంగా ఉంటోందని చెప్పారు. ఇటీవలి కశ్మీర్ ఎన్నికల ఫలితాలను కూడా ప్రశంసించారు. తనకు ప్రధాని మోదీతో చిరకాలంగా అనుబంధం ఉందని చెప్పారు. కోయంబత్తూరులో తొలుత నేత్ర వైద్యశాలను ప్రారంభించామని, ఇది 17వదని చెప్పారు. ప్రధాని మోదీ తన నియోజకవర్గమైన వారాణసిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఆగ్రా, బగ్‌డోగ్రా, రేవా, అంబికాపూర్, సార్‌సావా విమానాశ్రయాల పనులకు కూడా శంకుస్థాపనలు చేశారు.

## నేడు సుప్రీంలో 'గ్రూప్-1' కేసు విచారణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 20: తెలంగాణలో గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయాలని, జీవో -29 రద్దు చేయాలని కోరుతూ పోగుల రాంబాబు అనే అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరగనుంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేపీ పార్టీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టనుంది. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీవో వల్ల తాము నష్టపోతున్నామని ఈ నెల 17న రాంబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ జరపాలని పిటిషనర్ తరఫున న్యాయవాది మోహిత్ రావు ఈనెల 18న ధర్మాసనాన్ని అభ్యర్థించారు. దీనిపై తక్షణమే విచారించలేమని సోమవారం విచారణ చేపడతామని సీజేఐ స్పష్టం చేశారు. అయితే సోమవారమే తెలంగాణలో గ్రూప్ -1 పరీక్ష ఉండడం గమనార్హం.



## తండ్రి అప్పు కట్టలేదని కుమార్తెపై అత్యాచారం



బెంగళూరు, అక్టోబరు 20: బెంగళూరు ఉత్తర తాలూకాలో అమానుష ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి రుణం చెల్లించలేదని అతని మైనర్ కుమార్తెపై వడ్డీ వ్యాపారి అత్యాచారానికి ఒడిగట్టాడు. మాదనాయకనహళ్లిలో ఆదివారం ఈ దారుణ ఘటన జరిగింది. దీనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి, నిందితుడిని వెంటనే అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు రవికుమార్ (39) వద్ద బాలిక తండ్రి రూ.70 వేలు అప్పు తీసుకుని రూ.30 వేలు తిరిగి చెల్లించాడు. రూ.40 వేలు అసలుతోపాటు వడ్డీ చెల్లించాల్సి ఉంది. ఆ మొత్తం వసూలు చేసుకునేందుకు తరచూ రవికుమార్ అతని ఇంటికి వెళ్లేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో వెళ్లి అప్పు చెల్లించాలని బాలికను బెదిరించాడు. అనంతరం అత్యాచారానికి పాల్పడ్డాడు.

## బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి
# మోసపోకండి

ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. 10 ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్కసారి డీఎస్సీ నిర్వహించలేదని.. పేపర్ లీకేజీలు చేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని గులాబీ పార్టీపై ఫైర్ అయ్యారు.
బీఆర్ఎస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా నిరుద్యోగులకు మంత్రి సీతక్క కీలక విజ్ఞప్తి చేశారు. ఆదివారం (అక్టోబర్ 20) హన్మకొండలో పర్యటించిన సీతక్క.. పోలోజు శ్రీహరి రచించిన రాష్ట్ర భక్తి గీతాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించి వారిని సన్మార్గంలో నడిపించే మార్గదర్శి గురువు అని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత అంతటి బాధ్యత చూపే ఆదర్శమూర్తి ఉపాధ్యాయుడని.. తల్లిదండ్రులు కనిపెంచితే గురువులు పిల్లలకు విద్యాబుద్దులు నేర్పి సన్మార్గంలో నడిపిస్తారని చెప్పారు. భాషోపాధ్యాయులకు పదోన్నతులిచ్చిన ప్రజా ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలని కోరారు.

## రియల్ వెంచర్లకు అన్ని అనుమతులు ఉంటే
# కూల్చబోం

ఉంటుందని రంగనాథ్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా వెల్లడించారు.
సీఎం ప్రసంగం వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేస్తూ.. చెరువుల సమీపంలో అన్ని అనుమతులున్న నిర్మాణాలను కూడా హైడ్రా కూల్చివేస్తుందంటూ తప్పుడు ప్రచారం జరుగుతుందని, అదంతా అవాస్తవమని స్పష్టం చేశారు. హైడ్రా విషయంలో తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు.

## పక్షాల ట్రాప్‌లో పడితే
# నష్టపోయేది మీరే

హైదరాబాద్: విపక్షాల ట్రాప్‌లో పడొద్దని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గ్రూపు 1 అభ్యర్థులను కోరారు.. జీవో నెం 29పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. జీవో నెం 29తో రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులకు ఎలాంటి నష్టం జరగదని క్లారిటీ ఇచ్చారు.

గాంధీ భవన్‌లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, ఎందరో నిపుణులతో చర్చలు జరిపిన తర్వాతే జీవో నెం 29 తీసుకువచ్చామని తెలిపారు. . జీవో నెం 29తో విద్యార్థులకు నష్టం లేదని తెలుసుకున్నాకే ఇక్కడికి వచ్చి మాట్లాడుతున్నానని అన్నారు.

గ్రూప్-1 విషయంలో అనవసర రాద్ధాంతం అని.. అభ్యర్థులను తప్పుదోవ పట్టించి రెచ్చగొట్టే ప్రయత్నం విపక్షాల నేతలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుమ్మక్కై అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయని సీరియస్ అయ్యారు.

## 'అయోధ్య' కేసు పరిష్కారానికి అప్పట్లో
# దేవుడిని ప్రార్థించా

**హైదరాబాద్, అక్టోబర్ 20 (అక్షరం న్యూస్)**
అయోధ్య కేసు పరిష్కారం విషయంలో అప్పట్లో తాను దేవుడిని ప్రార్థించినట్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ గుర్తుచేసుకున్నారు. భగవంతుడి పట్ల విశ్వాసం ఉంటే ఆయనే ఒక మార్గాన్ని చూపుతారని పేర్కొన్నారు.

సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌ను ఆయన స్వస్థలమైన కన్హెర్సర్‌లో స్థానికులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు.

"కొన్ని కేసుల విషయంలో మేం ఒక పరిష్కారానికి రాలేం. అయోధ్య కేసు విషయంలోనూ ఇదే జరిగింది. అప్పటికే ఈ కేసు మూడు నెలలుగా నా ముందు ఉంది. ఈ క్రమంలోనే నేను దేవుడి ముందు కూర్చుని.. దీనికి ఒక పరిష్కారాన్ని కనుగొనాలని ప్రార్థించాను" అని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. తాను క్రమం తప్పకుండా ప్రార్థిస్తానని.. దేవుడిపై నమ్మకం ఉంటే ఆయనే ఒక మార్గాన్ని చూపుతారని చెప్పారు.

టీవీకే మాటల గారడీ పార్టీ కాదు - విజయ్

అయోధ్య కేసులో 2019 నవంబరులో సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అప్పటి సీజేఐ జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఈ కేసును పరిష్కరించింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ ఒకరు. అనంతరం రామాలయం నిర్మితమై.. భక్తులకు అందుబాటులోకి వచ్చింది.

## బీఆర్ఎస్ హయాంలో రూ.25వేల కోట్ల
# దుర్వినియోగం

ఖమ్మం: సాగులో లేని భూములకు కూడా రైతుబంధు ఇచ్చి రూ.25వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసిన ఖ్యాతి మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.

ఖమ్మం నగరంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు పథకాల పేరుతో రూ.7,600 కోట్ల అప్పులు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో పెట్టిందన్నారు. గత ప్రభుత్వంలో చేసిన వందల కోట్ల అప్పులను తాము తీరుస్తున్నామన్నారు.

రైతుబంధు పథకం పేరుతో వ్యవసాయ ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ యాంత్రీకరణ, పంటల బీమా, డ్రిప్ ఇరిగేషన్ పథకాలను బీఆర్ఎస్ బొందపెట్టిందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల భీమా, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండదండగా నిలుస్తుందని తుమ్మల చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలనలో మొదటి ఏడాదిలోనే రైతులకు రూ.27వేల కోట్లు సంక్షేమానికి చెల్లించామన్నారు. సన్న వడ్లకు క్వింటాళ్లకు రూ.500 బోనస్‌తో ఎకరానికి రూ.8-10వేల వరకు ప్రోత్సాహకం అందుతుందన్నారు. వరంగల్‌లో చేసిన రైతు డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నామని, డిసెంబర్ 9 నాటికి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ అమలు చేస్తామని తుమ్మల స్పష్టం చేశారు.

## చొప్పదండి లారీ అసోసియేషన్ అధ్యక్షులు గా గుంటి ఎల్లయ్య ఎన్నిక

### -5వ సారి అధ్యక్షులు గా ఎన్నికయిన గుంటి ఎల్లయ్య




**చొప్పదండి కరీంనగర్ అక్టోబర్ 20 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు గా గుంటీ ఎల్లయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శి గా ఆవుల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గా నలుమాచు కాశీనాదం, మేడి మల్లేశం , సహాయ కార్యదర్శి గా జాతరకొండ పర్వతాలు, మందల రాజిరెడ్డి, కోశాధికారి గా కటుకం మల్లికార్జున్ , ముఖ్య సలహాదారులుగా కొల్లూరి ఆనందం,తొడుపునూరి లక్షమయ్య,మాదురి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు గా చేపూరి రాజు,యం. డి.రహీం,మునిగంటి శ్రీనివాస్,గొల్లిపెల్లి రాజేందర్,పొట్టల శ్రీనివాస్,జెట్టి మల్లేశం, యం.డి.సులేమాన్,పెసరి శ్రీనివాస్ లు ను ఎన్నుకున్నారు ఇట్టి కార్యక్రమంలో లారీ ఓనర్లు పాల్గొన్నారు

## కళ్లోజిని పరామర్శించిన టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

### కళ్లోజి జయమ్మ చిత్ర పటానికి ఘన నివాళులర్పించిన అల్లం నారాయణ, మారుతి సాగర్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.20/ అక్షరం న్యూస్**

తల్లిని కోల్పోయి శోకసంద్రంలో ఉన్న సీనియర్ జర్నలిస్టు, టియూడబ్ల్యూజే టిజేఎఫ్ హెచ్-143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కళ్లోజి శ్రీనివాస్ కు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్ - 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కోశాధికారి, హైదరాబాద్ సిటి ప్రెసిడెంట్ యోగి, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణకుమార్ మనోధైర్యం కల్పించారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రాపురం గ్రామంలోని కళ్లోజి శ్రీనివాస్ నివాసంలో కళ్లోజి జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం కళ్లోజి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చంద్ర నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు అధ్యక్షులు వట్టికొండ రవి, మన తెలంగాణ స్టాఫర్ క్రాంతి కుమార్, సూర్య సీమకుర్తి రామకృష్ణ, ప్రజాజ్యోతి అశోక్, కెరటం శ్యామ్, జనం సాక్షి పురుషోత్తం, చింతల చిరంజీవి, మొగిలి, డాక్టర్ తరుణ్, ప్రేమ్ సాగర్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సండ్ర భార్గవ్ చిద్యిత సాయి ల నూతన దంపతులను ఆశీర్వదించిన ..తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుబీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీర మోహన్ రెడ్డి





**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పెద్ద కుమారుడు సండ్ర భార్గవ్ వివాహం హైదరాబాద్ వాస్తవ్యులు వధువు చిరంజీవి చిద్యిత సాయి తో గతవారం హైదరాబాద్ శ్రీ వేంకటేశ్వర కళ్యాణమండపం నందు వైభవంగా జరిగింది.ఆదివారంసండ్ర భార్గవ్ చిద్యిత సాయి ల వివాహ రిసెప్షన్లి వేడుక ఖమ్మం టౌన్ బొనకల్ రోడ్డు లో గల శ్రీ లక్ష్మీ గార్డెన్స్ లో జరిగింది.ఈ వివాహ రిసెప్షన్ వేడుకకు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన రెడ్డి,పలువురు మండల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, రెడ్డిగూడెం గ్రామ మాజీ విడిసి చైర్మన్ బద్దం కోటిరెడ్డి,తల్లాడ బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జివిఆర్,వైస్ ప్రెసిడెంట్ సంఘసాని శ్రీనివాసరావు, ఆ పార్టీ యువజన నాయకులు దగ్గుల రాజశేఖర్ రెడ్డి, గంజాయి శివ తదితరులు పాల్గొన్నారు..

## ఈత చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

### -వెదురుగట్ట కి చెందిన మడ్డి లక్ష్మయ్య కి గాయాలు

**చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 20 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన మడ్డి లక్ష్మయ్య(58) అనే గీత కార్మికుడు శనివారం సాయంత్రం ఈతచెట్టు గీసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు జారీ గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో లక్ష్మయ్యకు నడుము విరగడంతో పాటు పలు గాయాలయ్యాయి. గాయపడిన ఇతన్ని కుటుంబ సభ్యులు కరీంనగర్ హాస్పిటల్ తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన లక్ష్మయ్యను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సంఘం అధ్యక్షులు పరుశురాం గౌడ్ కోరుతున్నారు.



## రైతుభరోసాపై భగ్గుమన్న భారాస శ్రేణులు సిఎం దిష్టిబొమ్మ దహనం





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 20/అక్షరం న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రక టనపై భారాసా శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్య క్తంచేశారు ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేం ద్రంలోని స్థానిక ధర్నా చౌక్ ప్రధాన రహదా రిపై రాస్తారోకో నిర్వహించారుఈ సంద ర్భంగా భారాసా పట్టణ అధ్యక్షుడు ఆది మూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు రైతు భరోసా కింద ప్రతి రైతుకు ఎకరాకు15000 ఇస్తామని హామీ ఇచ్చా రని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఏ రైతుకు కూడా ఎకరాకు పదిహేను వేలు ఇవ్వలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు అంతేకాకుండా శని వారంనాడు వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావుమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పై త్వరలోనే సబ్ కమిటీని ఏర్పాటుచేసిన తరువాతే రైతు భ రోసా నిధులను మంజూరు చేస్తామని అ ప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల చేసేది లేదని స్పష్టం చేయడంతో తీవ్ర ఆగ్ర హాన్ని వ్యక్తంచేస్తూ ఒక్కసారిగా భారాసా శ్రే ణులు నిరసన కార్యక్రమాన్నిచేపట్టడం జరి గిందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నిక ల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ పూ ర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు రై తులను మోసంచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బేశరతుగా రైతులకు బహిరంగం గా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశా రు అనంతరం రహదారిపై సిఎం దిష్టిబొమ్మ ను దహనంచేశారు రాస్తారోకో సందర్భంగా ప్రధాన రహదారిపై ఇరుపక్కల భారీగా వా హనాలునిలిచిపోయాయి స్థానిక పోలీసు లు ఆందోళనకారులను శాంతింప చేయ డంతో తమ ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల భారాస అధ్యక్షుడు జలంధర్ రెడ్డి ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షుడు ఎగుల నర్సింలు మునిసిపల్ సభ్యులు ఎరుకల సాయిలు భారాసా నా యకులు శ్రవణ్ కుమార్ నాగం సురేందర్ రాజయ్యమల్లారెడ్డి రాము ఇమ్రాన్ బర్క తుల్లా ఖాన్ బబ్లూ దయాకర్ గంగారెడ్డి వ సంతం తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ అబ్దుల్ అలీ గుండ అరవింద్ విఠల్ నారాయణ దే వదాస్ తదితరులు భారాసా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## అధికారులు ,సిబ్బంది శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి

**చిన్న చిన్న సమస్యలకే ఒత్తిడిని పెంచుకుని అనవసరంగా ఆరోగ్య సమస్యలు తెచ్చుకోవద్దు**

**విధుల నిర్వహణలో భాగంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలి**

**పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి "స్ట్రెస్ మేనేజ్మెంట్ ఇన్ పర్సనల్ లైఫ్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్" అవగాహనా కార్యక్రమం ఏర్పాటు**

**సమస్య ఎంత పెద్దదైన పరిష్కరించుకునే విధంగా మార్గాలను ఎంచుకోవాలి జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**










**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /అక్టోబర్.20/ అక్షరం న్యూస్**

సమస్య ఎంత పెద్దదైన పరిష్కరించుకునే విధంగా మార్గాలను ఎంచుకోని ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. పాల్గొన్నారు. ఇటీవల జిల్లా పోలీస్ శాఖలో జరుగుతున్న కొన్ని సంఘటనల దృష్ట్యా పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది మరియు అధికారులు మానసికంగా దృఢంగా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బందికి వ్యక్తిగత జీవితంలో మరియు ఉద్యోగ జీవితంలో పని ఒత్తిడిని ఏ విధంగా తగ్గించుకోవాలో తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పీఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిపుణులైన జవ్వాది వెంకటేశ్వరరావు అధికారులు మరియు సిబ్బందికి ఒత్తిడిని తగ్గించుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది మరియు అధికారులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. ఎంత పెద్ద సమస్యనైనా పరిష్కరించుకునే విధంగా మార్గాలను ఎంచుకుని ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. విధుల నిర్వహణలో భాగంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. చిన్న చిన్న సమస్యలకే ఒత్తిడిని పెంచుకుని అనవసరంగా ఆరోగ్య సమస్యలు తెచ్చుకోవద్దని తెలిపారు. పనులను వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటే ఒత్తిడి పెరిగే అవకాశం ఉండదని తెలియజేసారు. శారీరకంగా కూడా దృఢంగా ఉండేటందుకు ప్రతిరోజు వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3టౌన్ సీఐ శివ ప్రసాద్ మరియు ఇతర పోలీసులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కాలనీలు, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,**

**జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి...**

**అర్హులైన ప్రతి కుటుంబానికి వరద సహాయం అందిస్తాం..**

**16వ డివిజన్ లో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..**

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఆదివారం 16వ డివిజన్ శ్రీరామ్ నగర్ రోడ్డు నంబర్ 13లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి 95 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీన ప్రాంత గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిలవడం కారణంగా కాలనీవాసులు దోమలు, చెత్తతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, సంబంధిత భూ యజమానులు స్పందించని పక్షంలో నోటీసులు జారీ చేయాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.మనల్ని నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాల్సి ఉంటుందని, వరదల కారణంగా ముంపు గురైన ఇండ్లకు ఇప్పటి వరకు కొంత మందికి పరిహారం అందలేదని దరఖాస్తులు వచ్చాయని, నిజంగా పేదలు ఉండి ముంపుకు గురై ఉంటే సర్వే నిర్వహించి పరిహార సహాయం అందజేస్తామని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎగ్గొట్టిన రైతు బంధు సొమ్మును తాము మొన్న చెల్లించామని, అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని విస్మరించి నేడు మొసలి కన్నీరు కారుస్తూ వాళ్ళు ధర్నా చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని, రుణ మాఫీ ఎక్కడా గతంలో చేయలేదని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది రైతులకు దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని, రైతు సంక్షేమం కోసం ఒక రూపాయి ఎక్కడా ఖర్చు చేయలేదని అన్నారు.
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పేదలు సంతోషంగా ఇందిరమ్మ ఇండ్లలో ఉండేలా చూస్తామని, కాలనీలలో నూతనంగా చేపట్టే సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు పక్కాగా నిర్మించాలని, మనం కోట్ల రూపాయల ఖర్చు పెట్టి చేసే పనులు ప్రజలకు శాశ్వతంగా, సౌకర్యవంతంగా ఉండాలని మంత్రి అన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న లిమునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,లి ఆదివారం శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రెండు కోట్ల నిధులతో చేపడుతున్నామని, దీనికి వర్క్ ఆర్డర్ అందించామని, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని అన్నారు. 16వ డివిజన్ లో దాదాపు 1500 కుటుంబాలకు వరద పరిహారం అందించామని, పెండింగ్ లో ఉన్న మిగిలిన కుటుంబాలకు వారం రోజులలో అందిస్తామని, జాబితాలో పేర్లు లేని కుటుంబాల కోసం సర్వే నిర్వహిస్తున్నా మని,



వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ జి. గణేష్, 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వేంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సిలివేరు పున్నమ్మ కి నివాళులర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని గంగిదేవి పాడు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు నాయనమ్మ పున్నమ్మ ఇటీవల మృతి చెందారు.ఆదివారం గ్రామంలో ఆమె దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, దుగ్గిదేవర కృష్ణయ్య, సీతారామయ్య, సత్యం, లక్ష్మీ కోటయ్య, షేక్ జమాల్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## పకడ్బందీగా ఆవాస్ యోజన అర్బన్ ఇండ్ల ఆడిటింగ్.... హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు





ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో పేదల కోసం నిర్మించిన ఇండ్ల ఆడిటింగ్ ప్రక్రియ పకడ్బందీగా జరుగుతుందని హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు తెలిపారు. ఆదివారం హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీ, మల్లెమడుగు లలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం భాగస్వామ్యంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్
ఇండ్ల ఆడిటింగ్ ప్రక్రియను కేంద్ర బృందాలతో కలిసి నిర్వహించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ క్రింద లబ్ధిదారులుగా ఎంపిక చేసి ఇండ్లు అందించిన వారి వివరాలను సేకరించి ఇంటింటికి తిరుగుతూ సమస్యలు ఏమైనా ఉన్నాయా, మౌళిక వసతులు కల్పన, ఇంటిలో ఉన్న లబ్ధిదారుల వివరాలు పోర్టల్ లోని వివరాలతో సరి చూస్తూ కేంద్ర బృందం ఆడిట్ నిర్వహించింది.

వైయస్సార్ నగర్ లో నిర్మించిన 204 ఇండ్లు, మల్లెమడుగులో నిర్మించిన 106 ఇండ్లకు ఆడిటింగ్ ప్రక్రియ జరిగిందని తెలిపారు. ఆడిటింగ్ అనంతరం కేంద్ర బృందం లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు, కాలనీలో కల్పించిన సౌకర్యాలు వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆడిటింగ్ బృందాలలో ఎస్.టి.ఎం. సాయి జ్ఞానేందర్, ఎస్.ఆర్.పి. చెన్న కేశవులు, ఏ.పి.సి. అంజగౌడ్, టిడబ్ల్యుఐడి డిఇ బి. రాజు, ఆర్ అండ్ బి ఏఇఇ కె. లక్ష్మీనారాయణ, హౌజింగ్ సిఎల్టిసి సిరాజ్, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 22న దిశ సమావేశం నిర్వహణ

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)
అక్టోబర్ 22, మంగళవారం రోజున కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అక్టోబర్ 22న మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు, జిల్లా అధికారులు అందరూ హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి జెడ్పీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, జెడ్పీ సి.ఈ.ఓ., డి.ఆర్.డి.ఓ., ఎల్.డి.ఎం., పోస్టల్ అధికారులు, జిల్లాలో నిర్దేశిత కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న అందరు అధికారులు, జిల్లా నోడల్ అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముత్యాలమ్మ దేవాలయంపై దాడి చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలి - మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 20/ అక్షరం న్యూస్ : సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ దేవాలయంపై ఒక దుర్మార్గుడు దాడి చేసిన సందర్భంగా శాంతియుతంగా ఆలయాన్ని శుభ్రం చేస్తున్న వారిపై పోలీసులు అనుచితంగా వ్యవహరించడం తగదని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా పోలీసులు అతిగా ప్రవర్తించి లాఠీ ఛార్జ్ చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ లాఠీ చార్జ్ ని బిఆర్ఎస్ పార్టీ తరఫున ఖండిస్తున్నామన్నారు. హిందూ దేవాలయాలపై దాడులను సహించమని, హిందూ ధర్మంపై దాడి చేస్తే తగిన బుద్ధి చెబుతామన్నారు. హిందూ దేవాలయాలపై దాడికి పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నాయకులతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రసంగించారు. దేవాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. హిందూ దేవాలయంపై జరుగుతున్న దాడులపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి, మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పద్మశాలీల అభివృద్ధికి చొరవ చూపాలి - గద్దె శంకరయ్య



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 20/ అక్షరం న్యూస్ : పద్మశాలిల అభివృద్ధికి ప్రతి సభ్యుడు సహకరించాలని గద్దె శంకరయ్య అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం శనివారం శాంతినగర్ కాలనీలో నిర్వహించారు. ఈ సమావేశంలో గద్దె శంకరయ్య మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పద్మశాలి సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన పద్మశాలి కులస్తులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శిరందాస్ బుచ్చయ్య, రాపోలు అశోక , గాజుల అనంతస్వామి, జక్కదుర్గేష్, కె.ఆనంద్, నాగరాజ్, మధుసూదన్, రెడ్డప్ప, వసంత, జయలత, గజం నరసింహ, నన్న రమేష్, శిరందాస్ సురేష్, దాసరి రమేష్, దోమల శ్రీరామ్, జి.అరవింద్, అరుణ్ కుమార్, పి.శ్రీనివాస్, పి.నరేందర్, రమేష్ కుమార్, మల్లికార్జున్, సతీష్ మంగళంపల్లి, విశ్వనాథ్, రాంపల్లి నాగ శేఖర్, ఉంగ రవీందర్, టి.శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజెంట్ వ్యాలీ కాలనీ రోడ్డను బాగు చేయించాలి

### - కౌన్సలర్ కావ్య శ్రీరాములు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 20/ అక్షరం న్యూస్ : ప్రజెంట్ వ్యాలీ కాలనీ రోడ్డు గుంతలమయమైన రోడ్డను బాగు చేయిస్తామని స్థానిక కౌన్సిలర్ కావ్య శ్రీరాములు అన్నారు. రోడ్ల దుస్థితిని వివరిస్తూ కౌన్సిలర్ కావ్య శ్రీరాములును శ్రీనివాస కాలనీ, ప్రజెంట్ వ్యాలీ కాలనీవాసులు కలిసి సమస్యను వివరించారు. గుంతలమయం అయిన రోడ్లను బాగు చేయాలని కౌన్సిలర్‌ను కోరారు. ఈ మేరకు కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రజెంట్ వ్యాలీ కాలనీ రోడ్డులో డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయించి పైన సిసి రోడ్డు కూడా వేయిస్తామని తెలిపారు. త్వరలో అధికారులతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెండు కాలనీల వారు, ఫెడరేషన్ సభ్యులు తదతరులు పాల్గొన్నారు.

## హమాలీల సమస్యలను పరిష్కరించాలి

### - ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 20/ అక్షరం న్యూస్ : హమాలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు అన్నారు. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హమాలి కార్మికుల జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశంను రాజేంద్రనగర్ లోని ఏఆర్ దేవరాజ్ భవన్ లో కే రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హమాలి కార్మికులు మూటలు మోస్తూ చాలా బరువులు ఎత్తుతూ నిరంతరం పనిచేసే వీరి బ్రతుకులు చాలా దుర్భరంగా ఉన్నాయని వీరిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలం అయ్యాయని అన్నారు. రాష్ట్రంలో 20 లక్షలకు పైన హమాలీ కార్మికులు పని చేస్తున్నారని సంఘటిత రంగం, అసంఘటిత రంగంలో వీరు పని చేస్తున్నారని వీరికి ఎలాంటి భద్రత లేదని ఆయన ఆవేదన చెందారు. హమాలీ కార్మికులతో ప్రభుత్వాలు శ్రమ చేయించుకుని ఆర్థిక దోపిడీ చేస్తున్నాయని ఆయన విమర్శించారు. జిల్లావ్యాప్తంగా హమాలీలు అందరూ ఒక్కటిగా ఉండి హక్కుల కోసం నిలబడి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు హమాలి సంఘం నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీకి ప్రధాన కార్యదర్శిగా కె.రామస్వామి, జిల్లా అధ్యక్షులుగా యాదయ్య, కార్యనిర్వాహక అధ్యక్షునిగా రాజు, ఉప ప్రధాన కార్యదర్శిగా కృష్ణ వీరితో పాటు 21 మందితో నూతన కమిటీని పానుగంటి పర్వతాలు ప్రకటించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సక్రు నాయక్, స్వామి హమాలి కార్మికులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సీఆర్పీఎఫ్ స్కూల్ వద్ద పేలుడు

**ప్రహరీ గోడ ధ్వంసం.. దెబ్బతిన్న చుట్టుపక్కల భవనాల కిటికీలు, కార్ల అద్దాలు**
**2 కిలోమీటర్ల వరకు వినిపించిన శబ్దం**
**'క్రూడ్ బాంబు'గా పోలీసుల అనుమానం**

న్యూఢిల్లీ, అక్టోబరు 20: దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం కలకలం రేగింది. ప్రశాంత్ విహార్ సీఆర్పీఎఫ్ పాఠశాల ప్రహరీ గోడ వద్ద ఉదయం 7.50 గంటల సమయంలో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు కానీ పేలుడు ధాటికి ఆ గోడ దెబ్బతినడంతో పాటు సమీపంలో ఉన్న కార్లు, భవనాల కిటికీలు పగిలిపోయాయి. చెవులు చిల్లులు పడేలా వచ్చిన శబ్దం దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకు వినిపించింది. ఢిల్లీ పోలీసులతో పాటు ఎన్ఐఏ, ఎన్ఎస్జీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది, బాంబు స్క్వాడ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఇంకా అక్కడేమైనా పేలుడు పదార్థాలు ఉన్నాయోమో తనిఖీ చేయడానికి రోబోలను వినియోగించారు. ఫోరెన్సిక్ నిపుణులు అక్కడ తెల్లని పౌడర్ లాంటి పదార్థాన్ని గుర్తించి.. దాన్ని పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారు. పేలుడుకు 'క్రూడ్ బాంబు' కారణమని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు.



## కొనసాగుతున్న బాంబు బెదిరింపులు

**ఒక్కరోజే 24 విమానాలకు హెచ్చరికలు**
**అన్నీ ఒట్టివేనని తనిఖీల్లో వెల్లడి**
**వారంలో 90కిపైగా విమానాలకు..**
**గంటలపాటు సర్వీసుల ఆలస్యం.. ప్రయాణికులకు ఇబ్బందులు**



న్యూఢిల్లీ, అక్టోబరు 20: విమానాలకు బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతోంది. ఆదివారం దాదాపు 24 విమానాలకు బెదిరింపులు వచ్చాయి. వీటిలో ఇండిగో, విస్తారా, ఆకాశ ఎయిర్, ఎయిరిండియా మొదలైన కంపెనీలకు చెందిన దేశీయ, అంతర్జాతీయ సర్వీసులున్నాయి. వీటితో కలిపి గత వారం రోజుల్లో మొత్తం 90కిపైగా విమానాలకు బెదిరింపులు వచ్చాయి. ఇవన్నీ కూడా ఒట్టివేనని తేలింది. తనిఖీల్లో ఎలాంటి ప్రమాదకరమైన వస్తువులు కనిపించలేదు. అయితే, గమ్యస్థానానికి వెళ్లకుండా మార్గమధ్యంలోనే విమానాలను దింపివేయటం, తనిఖీలు చేపట్టటం కారణంగా సర్వీసులు పలు గంటలపాటు ఆలస్యమయ్యాయి. మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఈ బెదిరింపుల పర్వం మొదలుకావటంతో.. వీటి వెనుక ఏదైనా రాజకీయ కుట్ర ఉందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ, ఉత్తరాది రాష్ట్రాల్లో వందలాది స్కూళ్లకు ఇదే తరహాలో బాంబు బెదిరింపులు వచ్చాయి.

## ఆరబెట్టిన ధాన్యంపై అకాల వర్షం

**నిర్మల్ జిల్లాలో తడిసిన సోయా, మక్కలు**
**ఖమ్మం జిల్లాలో పలు చోట్ల ఓ మోస్తరు వాన**
**సాగర్ 20 గేట్లు, శ్రీశైలం 6 గేట్ల ఎత్తివేత**
**ఇరు ప్రాజెక్టులకు 2 లక్షల క్యూసెక్కుల వరద**
**రేపు బంగాళాఖాతంలో వాయుగుండం**
**ఎల్లుండి తుపానుగా మారే అవకాశం**



అకాల వర్షం అన్నదాతలను నిండా ముంచింది. నిర్మల్ జిల్లాలో శనివారం రాత్రి కురిసిన వాన దెబ్బకు పలు మండలాల్లో రైతులు ఆరబెట్టిన పంటలు తడిసిముద్దయ్యాయి. దీంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలోని ముథోల్ మండలంతో పాటు చించాల, ఆష్ట, బోరిగాం, ఎడ్‌బిడ్, వెంకటాపూర్, తరోడా, భైంసా మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రైతులు కల్లాల్లో ఆరబెట్టిన సోయా, మొక్కజొన్న, వడ్లు తడిసిపోయాయి. కోతకు వచ్చిన వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది.

ఖమ్మం జిల్లాలో ఆదివారం సాయంత్రం పలు చోట్ల మోస్తరు వర్షం కురిసింది. మధిరలో అత్యధికంగా 2.98సెం.మీ.. పెనుబల్లి, కల్లూరు, చింతకాని మండలం నాగులవంచ, ఎర్రుపాలెం, బోనకల్ మండలం రావినూతల, పెనుబల్లి మండలం గౌరారంలో 1 సెం.మీ.పైగా వర్షం కురిసింది. బోనకల్ మండలం బ్రాహ్మణపల్లిలో పొలంలో పిడుగుపాటుకు రైతు మడుపల్లి నాగేశ్వరరావుకు తీవ్రగాయాలయ్యాయి. కాగా, బంగాళాఖాతంలో సోమవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అది మంగళవారం నాటికి వాయుగుండంగా, బుధవారం తుపాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. తెలంగాణలో సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.
నిండు కుండలా సాగర్, శ్రీశైలం..

కృష్ణా ప్రాజెక్టులకు భారీగా వరద వస్తోంది. శ్రీశైలానికి ఆదివారం 1.95 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో 6 గేట్లను ఎత్తి 1.67 లక్షల క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా 66వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 211 టీఎంసీల నీరుంది. జూరాల ప్రాజెక్టుకు 1.20 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 23 గేట్లు ఎత్తి 94,553 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 33,814 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. నాగార్జునసాగర్‌కు 2,28,175క్యూసెక్కుల వరద వస్తోంది. 20 గేట్ల ద్వారా 2,02,404 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 2,45,943 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ప్రాజెక్టు సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 310 టీఎంసీల నీరు ఉంది.

## గుట్టపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి రీల్స్ చిత్రీకరణ

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు

భువనగిరి అర్బన్, అక్టోబరు 20 : తెలంగాణ ఇలవేల్పుగా వెలుగొందుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రీల్స్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి భార్య శాలిని పుట్టినరోజును పురస్కరించుకుని కుమార్తె శ్రీనికతో కలిసి చేసిన రీల్స్ వీడియో, ఫొటోలు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేయడంతో విషయం వెలుగుచూసింది.అవి ఈ నెల 7వ తేదీన ఆయన స్వామివారి దర్శనార్థం యాదగిరిగుట్టకు వచ్చిన సందర్భంగా ఆలయ ఆవరణలో తీసిన ఫొటోలేనని, అవి తీయడం సంప్రదాయానికి విరుద్ధమని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రీల్స్ చేసేందుకు ఆలయ సందర్శనకు వచ్చారని, భక్తుల సంచారం లేనిచోట వీడియో, ఫొటోలు తీయడం ఇందుకు నిదర్శనమని అంటున్నారు.



# జర్నలిస్టుపై దాడి కేసులో ముగ్గురి రిమాండ్



## మరో ముగ్గురి మాటేమిటి? నిందితులందరినీ అరెస్టు చేయాలి
## ఖమ్మంలో సుదర్శన్ ను పరామర్శించిన డబ్ల్యూజేఐ బృందం

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 20 అక్షరం న్యూస్**

ఆరుగురు వ్యక్తులు విచక్షణారహితంగా జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడిఖమ్మం ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల ఆదాబ్ హైదరాబాద్ పత్రిక విలేఖరి సుదర్శన్ ను బిఎంఎస్ అనుబంధవర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాతెలంగాణ ప్రతినిధి బృందం పరామర్శించింది.బీరుబాటిలళ్ళు, ఇనుప రాడ్లతోఆరుగురు వ్యక్తులు జరిపిన దాడిలో ఛాతి, దవడ ఎముకలు విరిగి ఇంటెన్సివ్ కేర్ లో చికిత్స పొందుతున్న సుదర్శన్ ను పరామర్శించిన డబ్ల్యూజేఐ నేతలు ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సుదర్శన్ పై దాడి ఘటనలో పాల్గొన్న వ్యక్తులకు సంబంధించివీడియో ఫుటేజ్ సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం అయినప్పటికీ, ఇందులో కేవలం ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కుపంపి, మరో ముగ్గురి విషయంలో విచారణ పేరిట కాలయాపన చేస్తుండటం అనేక అనుమానాలకు తావునిస్తున్నదనియూనియన్ నాయకులు తాడూరు కరుణాకర్, న్యాలకొండఅనిల్ రావు అన్నారు. ఇల్లందు పోలీసులు రాజకీయ నేతలు,లేదా ఇతరత్ర ఒత్తిళ్లకు తలవొగ్గి ఈ కేసులో నిందితులను ఉపేక్షిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.సుదర్శన్ పై గతంలో కూడాహత్యాయత్నం జరిగిందని, అదృష్టవశాత్తు ఈ రెండు ఘటనల నుండి ఆయన బతికి బయటపడ్డారని, కనుక భవిష్యత్తులో ఆయన ప్రాణాలకురక్షణ కల్పించే బాధ్యత స్థానిక పోలీస్ యంత్రాంగంపైనే ఉందన్నారు.జర్నలిస్ట్ సుదర్శన్ పై జరిగిన పాశవికదాడిని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి ఘటనలకు తావు లేదన్నారు. ఒకపాత్రికేయునిపై దాడి జరపడం అంటే, అది యావత్ పాత్రికేయ లోకంపై జరిగిన దాడిగాభావించాల్సి ఉంటుందన్నారు.జిల్లా మంత్రి, ప్రభుత్వం ఈ విషయంలో స్పందించాల్సిన అవసరం ఉందని,ఇల్లందు ఘటనపై సమగ్ర విచారణ జరిపించి,దోషులు ఎంతటి వారైనాకఠినంగా శిక్షలు పడే ఏర్పాటు చేయాలనిడిమాండ్ చేశారు.ఖమ్మం ఆస్పత్రిలో జర్నలిస్టు సుదర్శన్ వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించిన వారిలో డబ్ల్యూజేఐ నాయకులుఆడెపు లక్ష్మీనారాయణ, డి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి ఇందూ జ్ఞానధర్మ ప్రచారం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) అక్టోబర్ 20 :**

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి,దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి – ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని పతేశాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలను పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ జ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశం చాలా ప్రత్యేకమైనదని తెలిపారు. భారతదేశ ఆకృతి ఒక మనిషి మూట మోసుకునే ఆకృతిలో ఉంటుందని తెలిపారు. కర్మమూట మోస్తున్న జీవులకు జ్ఞానము కావాలన్నారు. అందుకే ఇందూ దేశంలో మొట్టమొదటిగా కృతయుగంలో జ్ఞానం తెలియబడిందన్నారు. అలాంటి భారత దేశంలో మనం పుట్టడం పూర్వ జన్మ సుకృతం అని తెలిపారు. అలా కృతయుగంలో చెప్పబడిన జ్ఞానమే ద్వాపర యుగంలో శ్రీ కృష్ణ భగవానుడు మనకు మళ్ళీ గుర్తు చేసి భగవద్గీత గ్రంథ రూపకంగా ఇచ్చాడని తెలిపారు.భగవద్గీతలో చెప్పబడిన యోగాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని తెలిపారు. ఒక వస్తువు కొన్నప్పుడు దానికి సమాచార మ్యానువల్ ఏ విధంగా వుంటుందో....కృత యుగంలో మనుషులని పుట్టించిన దేవుడు..వెంటనే ఆకాశ శబ్దం ద్వారా జ్ఞానం చెప్పించి,, ఆ జ్ఞానం సూర్యుడికి, సూర్యుడి నుండి భారత దేశంలో లో గల మనువుకు జ్ఞానం తెలియబడిందన్నారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత జ్ఞానం తెలియాలని ఇంటిఇంటికీ జ్ఞాన ధర్మ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు దేవేంద్ర, పంచాక్షరి, ఉపేంద్ర, యాదగిరి,శివ రామకృష్ణ, రామకృష్ణ, శంకర్, లక్ష్మి నారాయణ, అశోక్, రామరాజు, శాంతికుమారు, సుధీర్, ధన్వంతరి, కవిత, లావణ్య, సుకన్య, లత, ధనలక్ష్మి , నరసమ్మ పాల్గొన్నారు

# నూతన ఉపాధ్యాయులకు సన్మానం



**కొడకండ్ల,అక్టోబర్20(అక్షరం న్యూస్):**

ఇటీవల నిర్వహించిన డిఎస్సి లో ఎస్జీటీలుగా నూతనంగా ఎంపికైన కొడకండ్ల మండలంలోని ఉపాధ్యాయులు కొక్కుల రాజశేఖర్,కొక్కుల లావణ్య, మహమ్మద్ రిధా నౌసిన్,పన్మటింటి శ్యామ్యూల్ ను ఆదివారం రోజున భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పాద చార్లకు కంపు వాసన విచ్చలవిడిగా చెత్త



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 20(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పెద్దకొ మిర గ్రామం ఊరచెరువు కట్టమీద రెండు గ్రామ పంచాయతీల మధ్యలో ఇటు పెద్ద కొమిర అటు భీమరపల్లి గ్రామ పంచాయతీల మధ్యలో సరిహద్దు బోర్డు దగ్గర విచ్చలవిడిగా గ్రామంలో ఉన్నటువంటి చెత్తాచెదారని ఎ గ్రామపంచాయతీ సిబ్బంది వేస్తున్నారో అర్థం కావడం లేదని చెత్తను పూర్తిగా కట్టపై వేస్తున్న వైనం అదే కట్ట వెంట పలు గ్రామాలకు వెళ్లే ప్రజలకు విపరీతమైన దుర్వాసన కంపు వాసన కొడుతుందని దీనివల్ల విపరీతమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఇంత విచ్చలవిడిగా చెత్త వేస్తున్న అధికారులు చూచి చూడనట్లు వేవరిస్తున్నారని పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం అనేక లక్షల రూపాయల ఖర్చుతో చెత్త సేకరణ షెడ్లను ఏర్పాటు చేశారని దానికి తగ్గట్టుగా గ్రామపంచాయతీల కు ఓ వాహనాన్ని కూడా ఏర్పాటు చేశారని ఇన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం ఏంటని పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి అధికారులు స్పందించి వెంటనే చెత్తని తొలగించి ఎలాంటి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# అంగన్ వాడికి వెలుగు యూత్ సొసైటీ సహకారం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబర్ 20 :**

రఘునాథ పల్లి రైల్వే స్టేషన్ పరిధిలో గల అంగన్ వాడి లోకి ఇటీవల పాములు సంచరించడంతో అంగన్ వాడి టీచర్ తాళ్లపల్లి అరుణ వెలుగు యూత్ సొసైటీ తెలుపగా, స్పందించిన వెలుగు యూత్ సొసైటీ సభ్యులు అంగన్ వాడిప్రధాన గుమ్మానికి మెష్ డోర్(జాలి ద్వారం) సమకూర్చారు అదేవిధంగా పిల్లలకు మూత్ర శాలలు కూడా ఇబ్బందిగా ఉందని తెలపడంతో అందుకు సహకరిస్తామని తెలిపారు కార్యక్రమంలో పల్లపు మురళీ, అన్నపు శ్రీకాంత్, వరదాడి విక్రమ్, సూర శ్రీకాంత్, గండికోట నవీన్, సంపంగి నరేందర్, గండికోట రవీందర్ పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎగ్గొట్టిన సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## – బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:–**



తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి ,పురపాలక శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కరీంనగర్ మంచిర్యాల రహదారిపై నిరసన మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ అమలు కానీ హామీల ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ అది నుండి ప్రజా వ్యతిరేక విధానాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేస్తోందని ఎన్నికల ముందు కేసీఆర్ రైతు బంధు పది వేలె ఇస్తుండు మేము అధికారంలోకి వస్తె పదిహేను వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆ ఊసే ఎత్తకుండ రైతులకు వానాకాలం రైతు భరోసాను ఎగ్గొట్టడం రైతాంగం పై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందనీ ,ఓ పక్క రైతులందరికీ రెండు లక్షల ఋణ మాఫీ అని చెప్పి కొంత మందికే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్న అసమర్ధ రైతు వ్యతిరేక ప్రభుత్వమని,ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర నుండి మేల్కొని రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని లేని పక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని కాంగ్రెస్ ప్రభుత్వన్నిహెచ్చరించారు.జూపాక కుమార్ పత్తిపాక వెంకటేష్ పెద్దూరి భరత్ కుమార్ రంగు తిరుపతి బందెల రాజేష్ ఎర్రోళ్ల మహేష్ కనపర్తి సుధాకర్ రావుధ్యావన పెల్లి రాజయ్య నాగుల రమేష్ అనుమాల తిరుపతి ఎండిఅనీఫ్కాలువ శిరీష కుశనపెల్లి రాజమణిమోకనపల్లి రాజమ్మకొప్పుల సురేష్ గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి కుశనపల్లి రవి బిడారి తిరుపతి సంకోజు తిరుమల్ ధ్యావన పెల్లి సుధాకర్అల్లం శంకరయ్య ఎర్రం పోషమల్లు కొత్రి గంగయ్య కొత్రి సురేందర్మల్యాల అంజి బచ్చల స్వామి కొత్రి ఎల్లయ్య కాంతయ్య ధ్యావన పెల్లి రాజేశం ఖ్యాతం దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ

## చేసిన..మంగాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)**

శనివారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు గుజ్జర్లపూడి చింటు ,మాజీ ఉపసర్పంచ్ దుగ్గిదేవర నర్సింహారావు, ఆధ్వర్యంలో మంగాపురం గ్రామంలో 80.500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పి.ఆదిలక్ష్మి, కె. అప్పయ్య, టి. కుమారి, ఏ రజిని సంబంధించిన లబ్ధిదారుల ఇంటికీ వెళ్లి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో చింటు ,నర్సింహారావు ,రామారావు ,రామరాజు ,శ్రీను, రామకృష్ణ మోహనరావు, శేషయ్య, వెంకటేశ్వర్లు, వేణు, నడిపి అప్పయ్య, నర్సింహారావు శ్రీనివాసరావు , ప్రసాద్, కిషోర్, తదితరుల పాల్గొన్నారు..

# పిలిస్తే పలుకుతాం....



**24 గంటలూ అందుబాటులోనే ఉంటాం...**

**ఖమ్మం, పాలేరు రెండూ కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయ్..**

**బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చు..**

**పాలేరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పొంగులేటి బాధ్యత..**

**కేబీఆర్ నగర్ పర్యటనలో దయాకర్ రెడ్డి**

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రూరల్ : పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24గంటలూ తాము అందుబాటులోనే ఉంటామని... ఏ క్షణం వారు పిలిచినా పలుకుతామని... ఖమ్మం, పాలేరులోని రెండు క్యాంపు కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని... బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. పలు రకాల సమస్యలతో బాధపడుతూ నిత్యం ఎంతోమంది బాధితులు పొంగులేటి కార్యాలయ తలుపుతడుతున్నారని... వెంటనే న్యాయపరమైన సమస్యలన్నింటికీ తక్షణమే పరిష్కారం చూపించి పంపిస్తున్నామని దయాకర్ రెడ్డి తెలిపారు. వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులకు గురైన ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని కేబీఆర్ నగర్ రెండు, మూడు కాలనీల్లో దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ప్రస్తుతం వారి స్థితిగతులను పరిశీలించారు. కాలనీలో వేయాల్సిన రోడ్లు, డ్రైనేజీ తదితర వివరాలను స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాటిని మంత్రి పొంగులేటి చొరవతో నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలేరు మంత్రి పొంగులేటి సొంతిల్లని కంటికి రెప్పలా కాపాడుకుంటారని హామీ ఇచ్చారు. నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో కొత్త పుంతలు తొక్కించాలనే ధ్యేయంతో మంత్రి పొంగులేటి ముందుకు సాగుతున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతీ కాలనీకి రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తారని తెలిపారు. ఇక్కడి ప్రజల సంక్షేమ బాధ్యత ఆయనదేనని ఎవరూ కూడా అధైర్యపడ్సాన అవసరం లేదని పేర్కొన్నారు. అనంతరం డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఓ ఉపాధ్యాయురాని సన్మానించారు. పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలు, ఇతర శుభకార్యాక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, అజ్మీరా అశోక్ నాయక్, బాణోతు కిషోర్ నాయక్, బాణోతు దివ్య, బాణోతు హరి, ధరావత్ నారాయణ, బాణోతు సాయి, గుగులోత్ శ్యామ్ తదితరులు ఉన్నారు.





## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 20:**
రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిరసనగా మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు, తక్షణమే ఆయన రాజీనామా చేయాలని అన్నారు,మాజీ ఎంపిపి వై.కుమార్ గౌడ్, మారపాక రవి, ముసిపట్ల విజయ్, బొంగు అయిలయ్య, దొనికెల రమాదేవి, రాజేందర్, కావటి రాజయ్య, ప్రసాద్, రాములు, నూనె ముంతల యాకస్వామి, పర్షి, ముప్పిడి సాంబ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

### బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో రాస్తా రోకో







**నాగర్ కర్నూల్ జిల్లా/ తెలకపల్లి/ అక్టోబర్ 20(అక్షరం న్యూస్ )**
రబీసీజన్ రైతు భరోసానిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశంపై ఆదివారం మండల బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చి రైతులను, ప్రజలను మభ్యపెట్టి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చకపోవడం విడ్డూరమని, ఆరకాలం కష్టించి పనిచేసిన రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. మండల పురవీధుల గుండా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను ఊరేగింపు నిర్వహించి అనంతరం నెహ్రూ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీలు ఆర్ రమేష్ లక్ష్మమ్మ, మాజీ సర్పంచులు వెంకటరెడ్డి, శైలజ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, శృతి విష్ణు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ఎంపిటిసిలు, మండల పార్టీ పార్టీ నాయకులు కే లక్ష్మారెడ్డి, సుందర్ రెడ్డి, మాధవ రెడ్డి, ఆర్ కృష్ణయ్య పర్వతాలు, బాలు, సృజన, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్1 నిరసన ధర్నాలో మాట్లాడుతున్న మాజి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏం హనుమంతరావు2 సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు. 3 రాస్తా రోకో చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు.

## నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు భేష్: మనాలి రాజ్ ఠాకూర



**జ్యోతి నగర్ అక్టోబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సురేఖ హాస్పటల్ నిర్వాహకులు లక్కం భిక్షపతి సౌజన్యంతో.. కాంగ్రెస్ పార్టీ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా, బిగ్ టివి నిర్వహణలో ఆదివారం ఎన్టీపీసీ పీకే రామయ్య కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే సతీమణి మానాలి ఠాకూర్ హాజరై ఆసిఫ్ పాషా , లక్కం భిక్షపతి తో కలిసి హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపులో లైఫ్ లైన్ హాస్పటల్ డాక్టర్లు లక్కం శ్రీలత, అజయ్ కుమార్, శ్రీకాంత్ కంటి హాస్పటల్ డాక్టర్ శ్రీకాంత్,సురేఖ హాస్పటల్ డాక్టర్ స్పందన, డెంటల్ డాక్టర్ పాల్గొని జనరల్ ఫీజీషియన్, కంటి, స్త్రీలకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 2వ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్, డా" లక్ష్మీవాణీ, లయన్స్ క్లబ్ బాధ్యులు వి. ఏల్లప్ప, మేడిశెట్టి గంగాధర్, డి. లక్ష్మా రెడ్డి, పోకల ఆంజనేయులు తోపాటు డివిజన్ ప్రజలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టిపిసి లో వస్త్రాలయం ప్రారంభించిన మనాలి



**జ్యోతి నగర్ అక్టోబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారి ఆదేశాల మేరకురామగుండం ఎన్ టి పి సి లో మేం ఫేమస్ బట్టల షాప్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మనాలి టాగూర్ విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. యువత ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం చూసుకోకుండా సొంతంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ రైతుభరోసా ఎగవేతపై బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ధర్నా నిరసన కార్యక్రమం

**బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటిఆర్ పిలుపు మేరకు - బిఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ మతి బడే నాగజ్యోతి అదేశాల మేరకు**



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ అక్టోబర్ 20(అక్షరం న్యూస్)**
కొత్త గూడ మండలం లోని ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గద్దెను ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసిన సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం, రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్, అంటూ రైతు భరోసా అమలు చేయాలని వారు పెద్ద ఎత్తున నిరసన గలం వినిపించారు. దీంతో ఇరువైపులా రాకపోకలు నిలిచిపోవడంతో పోలీసులు ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను విరమించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెడుతూ అమలుకాని హామీలను ఇచ్చి తీర గద్దెనెక్కి హామీలు అమలుపరచకుండా అటూ ప్రజలను ఇటు రైతులను ప్రతీ వర్గాన్ని మోసం చేసిందని అన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ. 10000 నుండి రూ.15 వేల వరకు పెంచుతూ అమలు కాని హామీలు ఇచ్చి నేడు రైతులకు ఖరీఫ్ సీజన్ అయిపోతున్నా కూడా ఇంతవరకు ఒక రూపాయి కూడా అందించిన దాఖలాలు లేవని తెలిపారు.రైతు బంధు పై పలుమార్లు మాట తప్పిన ప్రభుత్వం.. రైతులు ఇప్పుడా అప్పుడ రైతు బంధు వస్తుందని ఎదురుచూస్తున్న తరుణంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా ఇప్పట్లో లేనట్లే అని చెప్పడం రైతులను నిండా మోసం చేయడమేనని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఎకరానికి15 వేల రూపాయల రైతు భరోసా వెంటనే అందించి వారిని ఆదుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వం మెడలు వంచి రైతు భరోసాను అందించే వరకు పోరాడుతామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం మండల అధికార ప్రతినిది నెహ్రూ నాయక్.మాజీ ఎంపీపీ దారం స్వామి.మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్. నానుబోతుల స్వప్న లింగన్న. మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి. బానోత్ వీరన్న. అజ్మీర రజిత రమేష్.పెనక సమయ్య. జాటోత్ రవి. మండల నాయకులు గజ్జి రామన్న పసుల గట్టయ్య జిమ్మిడి శ్రీను పత్తిపాక వెంకన్న గుంజేడు ముసలమ్మా ట్రస్ట్ బోర్డు మాజీ చెర్మన్ వాసం వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లు రవి. బానోత్ పరమేష్. కొనకటి సంపత్. మాలోత్ వీరన్న. ఉలెంగుల బాలకొమురయ్య.కుంజ రాజశేఖర్. భూక్యా హరి శంకర్. మాన్ సింగ్.తదితరులు పాలుగోన్నారు

## మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ... నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)**
భారత దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మతల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం అవుతుంది అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. రాపర్తి నగర్ వద్ద సిపిఎం పార్టీ 58వ పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ ఎస్ ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ ,ఆర్ ఎస్ ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ ఎస్ ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. ఈ సమావేశంలో ప్రముఖ లాయర్ గంగాధర్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు జె వెంకన్న బాబు, రవీంద్ర, బి ముత్తయ్య, డి వీరబాబు, బీబీ, నాగేశ్వరరావు, హుస్సేన్, షఫీ, కోయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బారసాల కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ..

### జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం నూతనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తోట శ్రీకాంత్ - సుధా దంపతుల ద్వితీయ కుమార్తె బారసాల కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అనుచరులు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కళ్యాణపు వెంకటయ్య, నాగేశ్వరావు, మానుకోట ప్రసాద్, వారాల అజయ్,వంశీ నందా నాయక్,మధు,అడపా నాగేశ్వరరావు, వరికొల్లి రమేష్, మల్లెల్లి గాంధీ, తోట రమేష్, మరియు తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఉద్యోగులకు నవంబర్ 10 న ఆత్మీయ సన్మానం

### ఎఈడబ్ల్యూఎస్ అధ్యక్షుడు శంకరయ్య



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా,అక్టోబర్20: అక్షరం న్యూస్:**
ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వచ్చే నవంబర్ 10, ఆదివారం రోజున కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకరయ్య తెలిపారు. ఆదివారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అనుబంధ శాఖల నాయకులతో కలిసి ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సన్మానానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, కాన్సిరాం, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, పెరియార్ రామస్వామి వంటి మహనీయుల ఆశయాల సాధన కోసం తన కుటుంబంతో కలిసి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కాల్వశ్రీరాంపూర్లోని అంబేద్కర్ భవన్లో యువతకు మహనీయుల జీవిత చరిత్ర, వారి ఆశయాలు, ముందున్న సవాళ్లు, బహుజనులకు రాజ్యాధికారం అనే అంశాలపై శిక్షణనిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ఏకం చేసి, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. మెరుగైన సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శంకరయ్య కోరారు. ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపేందుకు తనకు ఆర్థికంగా, వస్తురూపెణా సాయపడాలని ఆయన కోరారు. అనంతరం పలువురికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగమల్ల శంకరయ్యతో పాటు సొసైటీ నాయకులు బచ్చలి రాజయ్య, ఈర్ల సమ్మయ్య, జూపాక ఉమామహేశ్వర్, దాసరి రామచందర్, పాల రాజేశం, ఈర్ల శంకర్, చందర్, రాజయ్య, లింగమూర్తి, రమేష్, ఎల్లయ్య , తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్‌పై ట్రోల్స్ - హైపర్ ఆది ఆసక్తికర వ్యాఖ్యలు!



ఇటీవలి కాలంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పై సోషల్ మీడియాలో ఎక్కువగా ట్రోలింగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలి కాలంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పై సోషల్ మీడియాలో ఎక్కువగా ట్రోలింగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్నికలు పూర్తయిన దగ్గర నుంచి కొందరు ట్రోలర్స్ ఆయన్ను లక్ష్యంగా చేసుకొని ఎడిటెడ్ ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేస్తూ విమర్శిస్తున్నారు. ఇదే విషయం మీద తాజాగా జబర్దస్త్ కమెడియన్ హైపర్ ఆది స్పందించారు. ఉద్దేశపూర్వకంగా అల్లు అర్జున్‌ను ట్రోల్ చేయడం తగదని అన్నారు. అశ్విన్ బాబు, దిగంగనా సూర్యవంశీ జంటగా నటించిన సినిమా 'శివం భజే'. ఈరోజు మంగళవారం హైదరాబాద్ లోని సినిమాస్ లో ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమానికి హైపర్ ఆది కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. అల్లు అర్జున్ ఒక నేషనల్ అవార్డు విన్నర్ అని, ఆయన్ని మనం అందరం గౌరవించాలని అన్నారు. "అల్లు అర్జున్ ను ట్రోల్ చేసేవారికి నేను చెప్తున్నాను.. పవన్ కళ్యాణ్ కి కానీ, మెగా ఫ్యామిలీకి కానీ అలాంటి ఫీలింగ్ ఎప్పుడూ ఉండదు. వాళ్లంతా ఎప్పుడూ ఒక్కటే. కాబట్టి నేషనల్ అవార్డ్ సాధించిన అల్లు అర్జున్ కొంతమందిని వాంటెడ్ గా ట్రోల్ చెయ్యడం గానీ, థంబ్ నెయిల్స్ పెట్టడంలాంటివి చెయ్యొద్దు. దయచేసి అలాంటివి ఇక నుంచైనా ఆపేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను." అని హైపర్ ఆది అన్నారు. ఏపీ ఎన్నికల్లో అల్లు అర్జున్ తన స్నేహితుడు, నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రరెడ్డికి సపోర్ట్ చేసిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ పార్టీకి ప్రచారం చేయకుండా ఇలా ప్రత్యర్థి పార్టీకి చెందిన క్యాండిడేట్ కు మద్దతు తెలపడంపై కొందరు మెగా ఫ్యాన్స్, జనసేన కార్యకర్తలు ఫైర్ అయ్యారు. బన్నీ సపోర్ట్ చేసిన అభ్యర్థి ఓడిపోవడం ట్రోలింగ్ కు మరింత అవకాశం కల్పించింది. సోషల్ మీడియా వేదికగా అల్లు అర్జున్ ను, ఆయన ఫ్యామిలీని టార్గెట్ చేస్తూ విపరీతంగా ట్రోల్ చేశారు. ఇప్పుడిదే విషయం మీద ఆది మెచ్యూర్ గా సమాధానం చెప్పారు. హైపర్ ఆది ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున ప్రచారంలో పాల్గొన్న సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఇప్పుడు అల్లు అర్జున్ పై ట్రోలింగ్ చేయడం సరికాదని అన్నారు. అల్లు, మెగా ఫ్యామిలీ అంతా ఒకటే అని చెప్పారు. ఇప్పటి నుంచైనా అల్లు అర్జున్ ను ట్రోల్ చెయ్యడం ఆపాలని నెటిజన్లకు సూచించారు. పవన్ కల్యాణ్ అంటే తనకెంతో ఇష్టమని ఆది అన్నారు. పవన్ సంతోషంగా ఉంటే దూరం నుంచి చూసి ఆనందిస్తానని, బాధలో ఉంటే దగ్గరకెళ్లి చూసుకుంటానని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ కోసమే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని, తనకు ఎమ్మెల్సీ ఇస్తారంటూ జరుగుతోన్న ప్రచారంలో వాస్తవం లేదని ఆది స్పష్టం చేశారు.

# అశ్లీల వీడియోపై జియో వివరణ ఇలా!




బాలీవుడ్ బిగ్ బాస్ ఓటీటీ మూడో సీజన్ పై వివాదం నడుస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో ఓ జంటకు సంబంధించిన అశ్లీల వీడియో నెట్టింట వైరల్ అవ్వడంతో తీవ్ర దుమారంరేగింది. షో లైవ్ లోనే ఆడ-మగ మధ్య అశ్లీల సన్నివేశాన్ని చూపించడం ఏంటని జియో సినిమాపై నెటి జనులు మండిపడుతున్నారు. సమాజం ఎటు పోతుందని, షో పేరుతో నాలుగు గోడల మధ్య సన్నివేశాల్ని పబ్లిక్ లోకి తెస్తారా? అని దుమ్మెత్తిపోస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ వీడియో మీద జియో సినిమా వివరణ ఇచ్చింది. నెట్టింట వైరల్ అవుతోన్న ఆ వీడియో ఫేక్ అని ఖండించింది. ఒరిజినల్ వీడియోకి మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో కావాలనే వైరల్ చేస్తున్నారని వివరణ ఇచ్చే ప్రయత్నంచేసింది. ఇప్పటికైనా అసత్య ప్రచారం ఆపాలని కోరింది. అయితే దీనిపై శివసేన వర్గం అధికార ప్రతినిది మనీషా కయాండే ముంబై పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఇలాంటి అసభ్యకర సన్నివేశాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. పిల్లలు కూడా ఇలాంటి షోలు చూస్తున్నారని, వారిపై ప్రభావం పడుతుందని, తప్పక వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. షోని వెంటనే ఆపేయాలని, సైబర్ క్రైమ్ చట్టాల కింద కేసు నమోదు చేసి నిర్వాహకుల్ని అదుపులోకి తీసుకోవాలని కోరారు. దీంతో ఇది రాజకీయంగానూ హీటెక్కినట్లు అయింది. దీని పైనా జియో సినిమా క్లారిటీ ఇచ్చే ప్రయత్నంచేసింది. తాము ప్రసారం చేసే ఏ కంటెంట్ అయినా నాణ్యత, మార్గదర్శకాలకు కట్టుబడి ఉంటుందన్నారు. జియో సినిమాలో అలాంటి కంటెంట్ ఇంతవరకూ లేదు. ఆ క్లిప్ చూసి మేము కూడా ఆందోళనకు గురయ్యాం. దీని వెనుక ఎవరు ఉన్నారో త్వరలోనే కనుక్కుంటాం. అన్ని ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయని ప్రకటన రిలీజ్ చేసింది.



# వరుణ్ తేజ్.. క్రేజీ లైనప్!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నుంచి చివరగా వచ్చిన గాండీవదారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ సినిమాలు రెండు డిజాస్టర్ అయ్యాయి. అంతకు ముందు చేసిన 'గని' కూడా వరుణ్ తేజ్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో కథల ఎంపికలో వరుణ్ తేజ్ కాస్త ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ప్రజెంట్ ట్రెండ్ కి కనెక్ట్ అయ్యే కొత్త కథలని పిక్ చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే పాన్ ఇండియా అప్పీల్ ఉన్న మాస్ యాక్షన్ కథలు చేయడానికి కూడా ఆసక్తి చూపిస్తున్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం కరుణ కుమార్ దర్శకత్వంలో మట్కా సినిమాని వరుణ్ తేజ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా చేస్తున్నారు. వైజాగ్ బ్యాక్ డ్రాప్ లో మాఫియా కథాంశంతో పీరియాడికల్ జోనర్ మూవీగా మట్కా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. వచ్చే ఏడాదిలో మట్కా మూవీ ప్రేక్షకుల ముందుకి రానున్నట్లు తెలుస్తోంది. వరుణ్ తేజ్ కెరియర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో ఈ సినిమా సిద్ధమవుతోంది. మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో వరుణ్ తేజ్ కి జోడీగా నటిస్తోంది. దీని తర్వాత వరుణ్ తేజ్ చేయబోయే సినిమాల గురించి ఆసక్తికర ఇన్ఫర్మేషన్ బయటకు వచ్చింది. యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఒక సినిమా చేయడానికి వరుణ్ తేజ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడంట. ఈ మూవీ కమర్షియల్ కామెడీ ఎంటర్టైనర్ గా ఉండబోతుందని తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్లు సమాచారం. ప్రస్తుత ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉందంట. ఈ ఏడాదిలోని స్టార్ట్ చేసే ప్లానింగ్ లో నిర్మాతలు ఉన్నారు. దీని తర్వాత టచ్ చేసి చూడు ఫేమ్ విక్రమ్ సిరికొండ చెప్పిన ఓ ఇంట్రెస్టింగ్ లవ్ స్టోరీ కి వరుణ్ తేజ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ బేస్డ్ గా నడిచే ప్రేమ కథతో మూవీ ఉంటుందంట. అంటే ఇప్పటివరకు ఎవరు టచ్ చేయని కోణంలోనే ఈ స్టోరీని విక్రమ్ సిరికొండ చూపించబోతున్నట్లు అర్ధమవుతోంది. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మించనున్నట్లు సమాచారం. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా రెగ్యులర్ షూటింగ్ సెప్టెంబర్ మూడు లేదా నాలుగో వారంలో ప్రారంభించాలని అనుకుంటున్నారంట. 2025 జనవరి ఎండ్ లో మూవీని రిలీజ్ చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. విక్రమ్ సిరికొండ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాకి సంబంధించిన క్యాస్టింగ్ ఫైనల్ చేసే పనిలో ప్రస్తుతం ఉన్నారంట. త్వరలో ఈ సినిమాకి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.




# సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయ విగ్రహ ధ్వంసం ఘటన చాలా హేయమైన చర్య...

- దోషిని కఠినంగా శిక్షించాలి, సున్నిత సమయంలో మత రాజకీయాలు, మత విద్వేషాలు తగవు...
- సమ్మాన్ ఎన్జీవో సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి %డ% న్యాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సాదిక్ షేక్ అడ్వకేట్...



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ముత్యాలమ్మ విగ్రహ ధ్వంసం చాలా బాధాకరం, కుల , మత , రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఖండించాలి. సీసీ కెమెరాల్లో రికార్డయిన అనుమానితుడు ముంబై వాసి గా గుర్తింపు , పోలీసు విచారణ కొనసాగు తుంది ప్రతి ఒక్కరూ సంయమనం పాఠించాలి అని అడ్వకేట్ సాదిక్ షేక్ కోరారు . ముత్యాలమ్మ గుడి సందర్శనకు వెళ్లిన ఆర్మూర్ బిజెపి మ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఒక ముస్లిం ఆఫీసర్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు చాలా గర్హనీయం , రాజ్యాంగం పై ప్రమాణం చేసిన మ్మెల్యే డ్యూటీ లో ఉన్న పోలీసు అధికారిని పేరు అడిగి అవమానించడం , బెదరించడం , వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం గర్హనీయం పోలీసు అసోసియేషన్ వారు కంప్లయింట్ చేసి చర్యలు తీసుకుంటూ ఆఫీసర్ కి బేషరతు క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు . హైదరాబాద్ లో ఒక మస్జిద్ లో పవిత్ర గ్రంథాలను , పుస్తకాలను , ఎత్తుకొని వెళ్లి ముస్లిమేతర వ్యక్తి పాత సామానుల కొట్టులో అమ్మిన ఘటన కూడా చోటు చేసుకోవడం శోచనీయం అన్నారు . ఇటువంటి సున్నిత అంశంలో విద్వేషాలు రెచ్చగొట్టడం తగదు . శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా , ఓటు బ్యాంకు , మత రాజకీయం చేసే పార్టీలు నాయకుల పై నిఘా పెడుతూ పోలీసు లు కట్టడి చేయాలి అని కోరారు . మందిరాలు , చర్చీలు , మస్జిద్ లు తదితర మతపరమైన కట్టడాలను ధ్వంసం చేయడం , ఆచారాలను అపహస్యం చేయడం , మన భారతదేశ లౌకికవాదం , భిన్నత్వం లో ఏకత్వం , మత శాంతి కి విఘాతం కల్పించడం , మనోభావాలను దెబ్బ తీయడం చాలా పెద్ద నేరం అని పేర్కొంటూ . సామాజిక మాధ్యమాల్లో ఇటువంటి సున్నిత వార్తలను షేర్ చేయకుండా బాధ్యత కలిగిన పౌరులుగా శాంతి భద్రతలను , మత సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు .

# ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఐద్వా జిల్లా నాయకురాలు గుడిమెట్ల రజిత..**






ఖమ్మం/ వైరా అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)

కొత్తగూడెంలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా నాయకురాలు గుడిమెట్ల రజిత కోరారు. ఆదివారం ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్, హనుమాన్ బజార్, బ్రాహ్మణపల్లి, సోమవారం గ్రామంలో వాల్ పోస్టర్స్ వేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ సనాతన ధర్మం పేరుతో మహిళలను వంటింటికి పరిమితం చేయాలనే బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా ఐద్వా నిరంతరం పోరాడుతుందని అన్నారు. మహిళల హక్కుల పరిరక్షణ కోసం, మహిళలపై జరుగుతున్న దాడులు, హింసకు వ్యతిరేకంగా ఐద్వా చేస్తున్న పోరాటాలకు మహిళాలోకం మద్దతు పలకాలని, అక్టోబర్ 21, 22, 23 తేదీల్లో కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, నేడు జరిగే బహిరంగ సభకు మహిళలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు బత్తుల ప్రమీల, చావా కళావతి, బందేల అమృతమ్మ, తాటి క్రిష్ణకుమారి, నాయకులు గుడిమెట్ల వెంకటరమణ, బండారి కరుణ, కుదురుపాక నాగమణి, యలదండి సుక్కుబాయి, గుండ్ల కళ్యాణి, గౌలికర్ సుస్మిత, జోత్న, పోన్నం యశోద, రాణి, సారా, శైలజ, యలదండి జగన్మోహిని తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వంతో ముందుకు దూసుకేళ్తున్న మల్లాపూర్ ముదిరాజులు



కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 19 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో ఇటీవల పలు కారణాలతో మరణించిన బత్తిని సాయి, ఏనుగుల ఐలయ్య కుటుంబాలను మన ముదిరాజ్ యువసేన యూత్ నాయకులు పరామర్శించి ఆ కుటుంబాలకు 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ యువసేన యూత్ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్ మట్లాడుతూ.... మల్లాపూర్ గ్రామంలో ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని రానున్న రోజుల్లో ముదిరాజులకనే కాకుండా కులమతాలకు అతీతంగా ఆపదలో ఉన్న పేదవారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తూ గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడానికి ముదిరాజ్ యువసేన యూత్ ముందుంటుందని యువసేన యూత్ అధ్యక్షులు మామిడి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువసేన యూత్ డైరెక్టర్లు గాండ్ల కుమారస్వామి, పల్లె సాయి మారుతి, సంఘ సభ్యులు మామిడి బిక్షపతి, మామిడి అనిల్, పాశం అనిల్, మామిడి వంశీ, పాశం సంతోష్, బోళ్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం..







ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మీల కుమారుడు భార్గవ్ పెళ్లి చిద్విత సాయితో ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సండ్ర ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ లోని బోనకల్ రోడ్ నందు ఉన్న శ్రీ లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కు బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు హాజరై నూతన దంపతులకు పూల బోకే ఇచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షులు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరానికి చెందిన చీకటి వెంకట అప్పారావు గిరిజ దంపతుల కుమార్తె దీక్షిత చౌదరి, కాకర్ల సాయి యశ్వంత్ ల వివాహం ఇటీవల జరుగగా ఆదివారం నాడు ఖమ్మం లో వారి నివాసానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వర రావు, తాటి వెంకటేశ్వర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, దిశ కమిటీ మాజీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, వైరా బి.ఆర్.ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, జవ్వాజి రవి, తాళ్లూరి శ్రీనివాస్ చౌదరి, కొడగంటి ఆంజనేయులు, ఎదునూరి శ్రీను, గొల్లమందల విజయ్, షేక సైదా, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి, రేగళ్ల కృష్ణప్రసాద్, సింగవరపు నరేష్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# వినాయక మందిరంలో సంకిష్ట చతుర్ధి పూజలు







ఖమ్మం/ వైరా అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)

వైరాలోని వినాయక మందిరంలో సంకిష్ట చతుర్థి సందర్భంగా స్వామివారికి పంచామృతములతో పట్టు వస్త్రములతో అభిషేకములు నిర్వహించారు భక్తుల గోత్రనామాలతో పూజారి రాము పూజలు నిర్వహించారు సంకిష్ట చతుర్థి ముఖ్యమైన హిందూ ఉపవాసం క్షీణిస్తున్న చంద్రుని యొక్క నాలుగో రోజున వస్తుంది ఇది గణేష్ కు అంకితం చేయబడింది ఈ పవిత్రమైన రోజున భక్తులు విజయం శ్రేయస్సు మరియు మార్గదర్శకత్వం కోసం గణేశుడును ఆరాధిస్తారని ముఖ్యంగా అశ్విన్ మాసంలో నీ కృష్ణ పక్షంలో వచ్చే విఘ్నరాజ సంకిష్టి చతుర్థి ముఖ్యంగా శుభప్రదమైనది మరియు జ్ఞానం అదృష్టం హాని నుండి రక్షణ ఇస్తుందని నమ్ముతారని తెలియజేశారు అనంతరం భక్తులు గరికతో పూజలు నిర్వహించారు భక్తులు స్వామివారిని దర్శించుకుని విఘ్నరాజ కృపకు పాత్రులు అయ్యారు

ఈ పూజ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ పుప్పాల అనంతరామయ్య సెక్రటరీ మాదినేని లక్ష్మణరావు కోశాధికారి రంగా సత్యనారాయణ స్వామి దొడ్డ వరప్రసాదరావు ప్రమీల నందిగామ సుజాత నాగు బండి పద్మజ పాల్గొని పూజలు నిర్వహించారు.

# జి.ఓ నెంబర్29ని రద్దు చేసి పాత పద్ధతిలోనే గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలి...

- ఆన్సర్ బుక్లెట్లో యూపీఎస్సీ తరహాలోనే ప్రిలిమ్స్
- హాల్ టికెట్ నెంబర్ ముద్రించి ఆయా అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష నిర్వహించాలి...
- గ్రూప్-1 అభ్యర్థుల సమస్యలను పరిష్కారం చేసి ఎలాంటి వివాదాలు లేకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలి...
- గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను టీజీపీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం నివృత్తి చేయాలి...
- గ్రూప్ 1 అభ్యర్థులపై లాఠీచార్జి దుర్మార్గం ఏఐవైఎఫ్- ఏఐఎస్ఎఫ్




ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 20 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో జీవో నెంబర్ 55 ప్రకారమే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని కోర్టు కేసులు లేకుండా అభ్యర్థులందరి సమస్యలు పరిష్కరించి పకడ్బందీగా నిర్వహించాలని, యూపీఎస్సీ తరహాలోనే ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్లతోనే మెయిన్స్ ఆన్సర్ బుక్లెట్స్ పై ముద్రించి పరీక్ష నిర్వహించాలని, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిలు ఇటికాల రామకృష్ణ నానబాల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారి పాల్గొని మాట్లాడుతూ..ప్రస్తుతం అవలంబిస్తున్న జీవో 29 ప్రకారం జనరల్ కోటాలో ఎంపికైన రిజర్వ్ అభ్యర్థిలకి జనరల్ కోటాలో పరిగణించకుండా రిజర్వ్ కోటాలో పరిగణించి ఇతర అభ్యర్థులు నష్ట పోకుండా ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ పోరాటం చేస్తున్న అభ్యర్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం లాఠీ చార్జ్ చేయడం అమానుషమని అన్నారు. ప్రభుత్వం ప్రశ్నిస్తున్న వారిపై లాఠీలతో దాడులు చేయకుండా సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రూప్-1 మొదటి సారిగా పరీక్ష ప్రిలిమ్స్ను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2022 ఏప్రిల్ 26వ తేదీన 503 పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చి ప్రిలిమినరీ పరీక్షను 16 అక్టోబర్ 2022న నిర్వహించింది. మొదటిసారి ఈ పరీక్షను పేపర్ లీకేజీ కారణంగా రద్దు చేయడం జరిగింది. తర్వాత మళ్లీ ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించారు. దానిని కూడా బయోమెట్రిక్ సమస్యలతో హైకోర్టు పరీక్షను రద్దు చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను పోస్టుల భర్తీకై రిజర్వేషన్ల విధానం కోసం జీవో నెంబర్ 55, ను 25 ఏప్రిల్ 2022,న తీసుకొచ్చింది. జీవో నెంబర్ 55 ప్రకారం మెయిన్స్కి ఎంపిక చేసిన అభ్యర్థులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించి మెయిన్స్కు ఎంపిక చేయాలని నిర్ణయించారు. అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో 60 పోస్టులను అదనంగా కలుపుతూ నూతన నోటిఫికేషను 563 పోస్టులతో జూన్ 9 2024ను ప్రిలీమ్స్ పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్ష ద్వారా మెయిన్స్కి ఎంపిక చేసేందుకు జీ.వో. నెంబర్. 29 ని 8- ఫిబ్రవరి-2024న తీసుకొచ్చింది. పాత జీ.వో.55 ను రద్దుచేసి జీ.వో. నెంబర్. 29 ఆధారంగానే ప్రిలిమ్స్ పరీక్ష రాసిన వారిలో నుండి 31,381 మంది అభ్యర్థులను మెయిన్స్ పరీక్షకు ఎంపిక చేసింది. కానీ జీవో నెం. 29 తీసుకునివచ్చి జనరల్ కోటాలో ఎంపికైన రిజర్వ్ అభ్యర్థిలకి జనరల్ కోటాలో పరిగణించకుండా రిజర్వ్ కోటాలో పరిగణించి ఇతర అభ్యర్థులు నష్ట పోకుండా చూడాలన్నారు.

యూపీఎస్సీ తరహాలోనే ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్లతోనే మెయిన్స్ ఆన్సర్ బుక్లెట్స్ పై ముద్రించి పరీక్ష నిర్వహించి, అభ్యర్థుల అనుమానాలు నివృత్తి చేయాలి. అలాగే ప్రిలిమ్స్ రాసిన ఓఎన్ఆర్అలో 3000ఓఎస్ఆర్లు అదనంగా ఉన్నాయనే వాదనలు ఉన్నాయి. వాటిని నివృత్తి చేయాలి. ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్. ప్రభుత్వాన్ని కోరుతుందిఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ -ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మద్దోజు శ్రావణ్ వంశి. రాకేష్ ప్రతాప్ సునీల్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# వసంత్ నగర్ జెడ్పి స్కూల్లో అపూర్వ సమ్మేళనం.. అద్భుతం..









జ్యోతి నగర్ అక్టోబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

అల్లుమ్ని-2024.. జడ్పీహెచ్ఎస్ బసంత నగర్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని పది బ్యాచ్ల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అద్భుతంగా జరిగింది. వివిధ దేశాల నుండి వివిధ రాష్ట్రాల నుండి ప్రాంతాల నుండి తమ ఆత్మీయ స్నేహితులను కలవడం కోసం పండుగ వాతావరణం కనిపించింది . డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య కన్వీనర్ గా జరిగిన ఈ కార్యక్రమంలో మొట్టమొదటి హెచ్ఎం అంజనీ ప్రసాద్... లెనోరా.. సరోజ. పార్వతి దేవి. విజయ కుమారి.. ఫాతిమారాణి.. లక్ష్మణరావు. లక్ష్మీనారాయణ.. సయ్యద్ అలీ జీవన్ రాజు.. రాగూర్.. పూర్వ గురువులు... పూర్వ విద్యార్థులు తాటిపాముల రమేష్.. వీరబ్రహ్మం.. పాత రవీందర్.. కల్వల రామస్వామి.. ఆర్ శ్రీనివాస్.. మంజులత.. మడిపల్లి రాజమౌళి.. తోడేటి రవికుమార్... దాడి మహేష్.. కెఎఫ్టి శంకర్.,. ఎల్లన్న... మల్లన్న.. మల్క ప్రభాకర్... ఓ లక్ష్మీ నరసయ్య.. తాజుద్దీన్.. శిరీష.. మంజుల వాణి... శ్యాంసుందర్రావు.. కే. రాజన్న. తిరుమల.. ఇంకా పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని సంతోషాలతో డ్యాన్సులు చేస్తూ ర్యాలీగా వెళ్లి ఒక కొత్త ఉద్యోగాన్ని నూతన కురవడిని సృష్టించారు.

ఈ కార్యక్రమంలో స్కూలుకు... 30 కుర్చీలు.. సౌండ్ బాక్స్ లో విత్ మైక్... అలాగే టెన్త్ టాపర్.. రోషిని 1116. రూపాయలు ఇవ్వడం జరిగింది.... ఎంఈఓ విమల.. హెచ్ఎం గాయత్రి.. ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపడమే ప్రతిపక్షం బాధ్యత





- **బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**
- **మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం అలయ్ బలయ్ కార్యక్రమం.**
- **ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఎక్కడున్నారు.**

కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 20 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపెల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్స్ లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావుల ఆధ్వర్యంలో మానకొండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ 'అలయ్-బలయ్' కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మరోసారి రైతులను, ప్రజలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మీద పోరాటానికి భిఆర్ఎస్ కుటుంబ సభ్యులు సిద్ధం కావా లని కోరారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు కావస్తున్న ఏ ఒక్కటి కూడ సరిగా అమలు చేయలేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, పింఛన్లు, రైతులకు బోనస్, తులం బంగారం, విద్యార్థులకు జాబ్స్, మహిళలకు 2500 రూ వంటి అనేక పథకాలలో ప్రజలను నమ్మించి దగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను దగా చేస్తూన్న మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదు..ఎగవేతల రేవంత్ రెడ్డి అని, చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్...అని ఎద్దేవా చేశారు. ఉద్యోగాల కోసం అడిగితే కిరాతకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం, జీవో 29 రద్దు చేయాలంటే ఎందుకు చేయడం లేదు, రాజ్యాంగం ప్రకారం రావాల్సిన అవకాశాలను ఎందుకు అడ్డుకుంటున్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు రాజ్యాంగా ఫలాలు దక్కకూడదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ, గ్రామా న చర్చలు పెట్టి, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అంటూ పార్టీ శ్రేణులకు సూచించారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా మానకొండూరు నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ వాళ్లే గెలుస్తారు అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల రమేష్, లతో పాటు మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పరచడమే ధ్యేయం

- **పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుదాం**
- **ప్రజలందరూ అభివృద్ధికి సహకరించండి**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 20 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఎమ్మెల్యే విజయరమణారావు కోటి నలభై తొమ్మిదిన్నర లక్షల రూపాయలతో పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ఆదివారం రోజున చేశారు పట్టణంలోని 19 మరియు 23 వార్డులో టీయుఎఫ్ఐడిసి నిధులతో 145.50 కోటి నలభై తొమ్మిదిన్నర లక్షల రూపాయలతో పలు సీసీ రోడ్లు డ్రైనేజీలు షెడ్ మరియు కాంపౌండ్ వాల్ నూతన నిర్మాణాలకు స్థానిక కౌన్సిలర్లు మరియు వార్డు ప్రజలతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాన్ని సుందరికరమైన పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే విజయరమణరావు కోరారు పట్టణంలోని 19 మరియు 23 వార్డులలో టీఎఫ్ఐడియుసి నుండి149.50 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని పెద్దపల్లి పట్టణంలో నూతన అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాల నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్లకు సూచించారు అలాగే అధికారులు అందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు వార్డులో పర్యటించినప్పుడు మహిళా సోదరీమణులు పలు సమస్యలను దృష్టికి తీసుకురావడం జరిగిందని సమస్యలను అన్నింటినీ దశల వారీగా పరిష్కరించి తీరుతామని హామీ ఇచ్చారు గత పాలకుల హయంలో పెద్దపల్లి పట్టణాన్ని అధ్వనమైన స్థితికి తీసుకొచ్చారని ఎక్కడ చూసినా గుంతలతో కూడిన రోడ్లను చూస్తున్నామని వాటన్నింటినీ ప్రజా పాలనలో తీర్చిదిద్దుతామని తెలిపారు ప్రభుత్వ హయంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ఉచిత విద్యుత్ సౌకర్యం రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ సంక్షేమ పథకాలతో మహిళలకు పెద్ద పీట వేశామని తెలిపారు

**చందపల్లిలో బోనం ఎత్తిన ఎమ్మెల్యే విజయరమణారావు**

పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి లో శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి గ్రామశిల బొడ్రాయి పోచమ్మతల్లి ప్రతిష్టాపన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లతో మరియు నాయకులతో కలిసి పాల్గొని బోనం ఎత్తుకొని ఆడబిడ్డలందరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు రైతులు ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పలు వార్డుల ప్రజలు చందపల్లి ప్రజలు మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడి వరి వంగడం జ్యోతి

- **ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్**
- **కంపెనీకి చెందిన జ్యోతి వరి వగడం**
- **సుమారు 45బస్తాలు**
- **తెగుళ్లను దోమపోటను తట్టుకునే రకం**
- **కంపెనీ ప్రతినిది అల్లంనేని వాసు**
- **ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి కంపెనీ హైబ్రిడ్ వరి రకం జ్యోతి**









మహబూబాబాద్ జిల్లా /కొత్త గూడ/ అక్టోబర్ 20(అక్షరం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో

ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి హైబ్రిడ్ వరి రకం జ్యోతి రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా పలు గ్రామాలైన దుర్గారాం . లక్ష్మి పురం . గుండ్రపల్లి లడాయి గడ్డ. మైలారం.గ్రామాల నుండి దాదాపు 450 మందికి పైగా రైతులు జ్యోతి వరి వంగడం. ప్రదర్శనలో పాల్గొని వీక్షించడం జరిగింది. జ్యోతి వరి రకం సాగు చేసిన రైతుమట్ట పల్లి రాజు మాట్లాడుతూ ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వరి రకం జ్యోతి సీడ్స్ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను తట్టుకొని మంచిగా ఏపుగా పెరిగి వైరస్ లను తట్టుకొని గొలుసు భారీ వస్తుంది వర్ష ప్రభాహానికి పడిపోకుండాఉంటుంది ముఖ్యంగా అన్ని రకాల తెగులను తట్టుకొని దిగుబడినిస్తుందని రైతు తెలిపారు సుమారు ఎకరానికి 45 బస్తాలు దిగుబడి వస్తుందని తెలిపారు జ్యోతి వరి రకం ను చూసిన రైతులు రైతులు చాలా సంతోషం వ్యక్తం చేశారు ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి అల్లంనేని వాసు, ఓం శ్రీ ముసలమ్మ ఫర్టిలైజర్ %డ% పెస్టిసైడ్స్ .సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ జంగాల వినయ్ కుమార్ ఈకార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- **78 యూనిట్ల రక్తసేకరణ**
- **రక్తదానంలో పాల్గొన్న 8 మంది ఎల్లారెడ్డి పట్టణవాసులు**
- **ముగ్గురుఉపాధ్యాయులు5గురు యువకులు**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ అక్టోబర్ 20/ అక్షరం న్యూస్: తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్త దాతల సమూహం ఇంటర్నే షనల్ వైశ్య ఫెడ రేషన్ ఐవిఎఫ్ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ల ఆధ్వర్యంలో కర్షక్ బిఎడ్ కళాశాలలో ఆ దివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయినట్లు ఐవిఎఫ్ సేవా దళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వ యకర్త డాక్టర్ బాలు తెలిపారు రక్తదాన శిబిరంలో సామాజిక భాద్యతగా ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపా ద్యాయులు గోష్కే నాగరాజుబిలక్షన్ కే మ హేష్ కుమార్ మృణాళ్ ఈశ్వర్ మహీపాల్ తమ స్వంత ఖర్చులతో స్వచ్ఛందంగా రక్త దానంలో పాల్గొనడం వారికి సమాజంపట్ల తలసేమియా చిన్నారులపట్ల ఉన్న స్పృహ కు రక్తదానశిబిరం నిర్వహిస్తున్న కామారెడ్డి రక్తదాతల సమూహం అధ్యక్షుడు డాక్టర్ వే దప్రకాష్ రక్తదాతల సమూహ సమన్వయ కర్త డాక్టర్ బాలు ఇండియన్ రెడ్ క్రాస్ డివి జనల్ సెక్రటరీ జమీల్ అహ్మద్ వెంకటరమ ణ అనీల్ కుమార్ కిరణ్ తదితరులు అభి నందించారు.

రక్తదానంచేయడంతో ఎందరి కో విలువైన ప్రాణాలను కాపాడడమేకాకుం డా రక్తదానంచేసివారికి గుండెజబ్బులు కి డ్నీలివర్ బీపీలాంటిజబ్బు లురాకుండా కా పాడ వచ్చనితెలిపారు అనంతరం రక్తదాతలకు మంజీర కాలేజీ ప్రిన్సిపల్ సత్యం ప్ర శంసపత్రాలను అందజేశారునేటి శిబిరంలో మొత్తం78మంది దాతలురక్త దాతలు పాల్గొన్నట్లు తెలిపారు 18సంవత్సరాలు నిం డిన ఆరోగ్యవంతులైన యువతీయువకుల నుండి 60సంవత్సరాల వయసుకల్గిన వారె వరైనా ప్రతి 3నెలలకుఒకసారిరక్తదానం చే యడంవల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారుఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్ ప్ర ధాన కార్యదర్శి గంపప్రసాద్ ఉపాధ్యక్షుడు జమీల్ అహ్మద్ డాక్టర్ పుట్లఅనిల్ కుమార్ కిరణ్ శివకుమార్ సలహాదారులుఎర్రం చంద్రశేఖర్ ఆర్కే విద్యాసంస్థలసెక్రటరీ కర స్పాండెంట్ జైపాల్ రెడ్డి ఆర్యభట్ట విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి ప్రిన్సిపల్ దత్తాద్రి సత్యనారాయణ హ నుమంతరావు విజయ్ కుమార్ నరేందర్ గౌడ్ రక్తదాతలు నిశాంత్ రెడ్డి అంజల్ రెడ్డి సాయికుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు .

# కామియో మెరుపులు.. అదనపు ఆకర్షణ

డిజిటల్ ప్లాట్‌ఫామ్ అభివృద్ధి చెంది, ఓటీటీలు అందుబాటులోకి రావడంతో వీక్షకులకు యూనివర్సెల్ కంటెంట్ విపరీతంగా అందుబాటులోకి వచ్చింది. భాషలతో సంబంధం లేకుండా పాన్ వరల్డ్ కథలు ప్రేక్షకుల్ని అలరిస్తున్నాయి. దాంతో ఓటీటీ ప్రస్తుతం నిత్య అవసరాల్లో ఒకటిగా మారిపోయింది. దీని వల్ల థియేటర్లకు వెళ్లి సినిమాలు చూసే వారికి సంఖ్య నెమ్మదిగా తగ్గుతూ వచ్చింది. న్యూ ఏజ్, కొత్త తరహా కంటెంట్‌కు అలవాటు పడిన వీక్షకుడిని ఆకర్షించాలంటే చూడని కథను చూపించాలి. తెరపై అద్భుతాలను ఆవిష్కరించాలి. వీటితోపాటు తెరపై నచ్చిన స్టార్లు, గొప్ప కాంబినేషన్లతో అయినా మెస్మరైజ్ చేయాలి. లేదంటే కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌ని థియేటర్స్‌కు తీసుకు రావడం చాలా కష్టమే! మళ్లీ ప్రేక్షకుల్ని థియేటర్ బాట పట్టించటానికి దర్శక నిర్మాతలు వినూత్నంగా ఆలోచిస్తున్నారు. కథ రసవత్తరంగా సాగుతున్న సమయంలో హఠాత్తుగా ఒక స్టార్ మెరుపులా తెరపై మెరవటం ఆ పాత్ర కథకు చాలా కీలకం.



**ఒకరి తర్వాత ఒకరు....**

ఇటీవల కాలంలో చూసుకుంటే ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి 2898 ఎడి' చిత్రంలో రాజమౌళి భైరవకు రైవల్‌గా, రామ్‌గోపాల వర్మ చెఫ్ చింటుగా, దుల్కర్ సల్మాన్ పైలట్‌గా, విజయ్ దేవరకొండ అర్జునుడిగా, మాళవిక నాయర్ ఉత్తరగా ఓ రాణి పాత్రలో, ఫరియా అబ్దుల్లా కాంప్లెక్స్‌లో డ్యాన్సర్‌గా కాసేపు కనిపించి మెప్పించారు. అలాగే రవితేజ హీరోగా హరీష్ శంకర్ రూపొందించిన 'మిస్టర్ బచ్చన్' చిత్రంలో సిద్దు జొన్నలగడ్డ యూత్ యువరాజ్‌గా తనదైన శైలిలో మెప్పించాడు. 'కమిటీ కుర్రాళ్లు' క్లైమాక్స్‌లో మెగా డాటర్ నిహారిక ఓ పాటలో మెరిసింది. నవదీప్ నటించిన 'లవ్ మౌళి'లో రానా గెస్ట్‌గా కనిపించి మెప్పించారు. 'మా నాన్న సూపర్ హీరో'లో రాజు సుందరం మెరిశారు. అలాగే టాలీవుడ్‌లో మంచు విష్ణు కీలక పాత్రలో తెరకెక్కుతున్న 'కన్నప్ప' చిత్రంలో ప్రభాస్, కాజల్, శరత్‌కుమార్, అక్షయ్‌కుమార్, ప్రీతి ముకుందన్, మోహన్‌లాల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

**హీరోగానే చేయాలా.. కీలకం అయితే చాలు..**

కొందరు హీరోలు అయితే ఎప్పుడూ హీరోలుగానే కనిపించాలా? సినిమాకు అవసరం, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది అంటే కామియో చేయడానికి ఏ మాత్రం ఆలోచించడం లేదు. గతంలో హిందీ చిత్రాల్లో నటించిన నాగార్జున చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత హిందీ చిత్రం 'బ్రహ్మాస్త్ర'లో నటించారు. ఇందులో నాగార్జున పోషించిన పాత్ర ఆర్కియాలజిస్ట్ పాత్ర సినిమాకు కీలకంగా నిలిచింది. హిందీ ప్రేక్షకులతోపాటు తెలుగు ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆదరించారు. వెంకటేశ్ కూడా తన స్నేహితుడు సల్మాన్ ఖాన్ కోసం 'కబీ ఈద్ కబీ దివాలీ'లో కీ రోల్ చేశారు. సినిమాలు చేస్తున్నారు. గత ఏడాది సంక్రాంతి బరిలో విజయం సాధించిన చిరంజీవి 'వాల్తేరు వీరయ్య'లో మాస్‌మహారాజ రవితేజ చిరుకి తమ్ముడికి కీలక పాత్ర పోషించి మెప్పించారు. గతంలో వీరిద్దరూ అన్నయ్య



సినిమాలో కలిసి నటించారు. అలాగే చిరంజీవి హీరోగా నటించిన 'గాడ్ ఫాదర్'లో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ కీలక పాత్ర పోషించారు. ఈ మధ్యకాలంలో విడుదలయిన విజయ్ 'గోట్' సినిమాలో ఒక సీనులో ధోని కనిపిస్తాడు. రజనీకాంత్ 'కూలీ' సినిమాలో అమీర్‌ఖాన్ ఒక చిన్న పాత్రలో కనిపించనున్నాడనే వార్త ప్రేక్షకులకు కొత్త కిక్‌ను ఇచ్చింది.

**బాలీవుడ్‌లో మామూలే...**

టాలీవుడ్‌లో ఒకప్పుడు కామియో పాత్రలు అడపాదడపా కనిపిస్తుండేది. బాలీవుడ్‌లో మాత్రం తరచూ ఏదో ఒక సినిమాలో స్టార్ టు స్టార్ కామియో చూస్తుంటాం. పఠాన్ సినిమాలో సల్మాన్‌ఖాన్, 'టైగర్ 3' సినిమాలో షారూక్ ఖాన్, 'ఆల్ఫా'లో హృతిక్ రోషన్, 'ఘూమర్' సినిమాలో అమితాబ్ బచ్చన్, 'బ్యాడ్ న్యూస్' సినిమాలో అనన్యపాండేలు ఒక మెరుపు మెరిసి ప్రేక్షకులకు అలరించారు. తాజాగా హిట్ అయిన 'స్త్రీ2' సినిమా ఉత్కంఠగా సాగుతున్న సమయంలో హఠాత్తుగా అక్షయ్‌కుమార్ ఒక మెరుపులా మెరుస్తాడు. చాలా మంది ప్రేక్షకులకు ఇంటికి తిరిగి వచ్చేసిన తర్వాత కూడా అక్షయ్ పాత్ర గుర్తుండిపోతుంది.

అంతే కాదు బాలీవుడ్ సినిమాల్లో టాలీవుడ్ హీరోలు కామియో పాత్రలు చేసి పాన్ ఇండియా సినిమాలుగా మారుస్తున్నారు. హిందీలో ఆమిర్‌ఖాన్ హీరోగా అద్వైత్ చందన్ తెరకెక్కించిన 'లాల్‌సింగ్ చద్దా'లో అక్కినేని నాగచైతన్య కీలక పాత్ర పోషించారు. గతంలో హిందీ చిత్రాల్లో నటించిన నాగార్జున చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత హిందీ చిత్రం 'బ్రహ్మాస్త్ర'లో నటించారు. ఇందులో నాగార్జున పోషించిన పాత్ర ఆర్కియాలజిస్ట్ పాత్ర సినిమాకు కీలకంగా నిలిచింది. విశ్వనాయకుడు కమల్‌హాసన్ కమ్‌బ్యాక్ సినిమాలో తమిళ స్టార్ హీరో సూర్య రోలెక్స్ అనే అద్భుతమైన పాత్ర పోషించారు. అది సినిమాకు చాలా ప్లస్ అయింది. చిత్రంలో సూర్య ఎంట్రీతో మూవీ లవర్స్ థియేటర్స్‌లో గోల పెట్టారు.



## నాని ఆ పాయింట్ ఎందుకు పట్టుకున్నాడంటే..



నేచురల్ స్టార్ నాని హీరోగానే కాకుండా నిర్మాతగానూ మంచి పేరు తెచ్చుకున్నారు. తన అభిరుచి మేరకు కథల్ని ఎంపిక చేసుకుని సినిమాలు నిర్మిస్తున్నారు. నిర్మాతగా ఆయన ప్రయాణం లాభాల బాటలో ఉంది. తాజాగా నాని బ్యానర్‌లో 'కోర్ట్' అనే ఓ సినిమా సెట్స్‌పైకి వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రియదర్శి ప్రధాన పాత్రలో జగదీష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. టైటిల్‌ను బట్టి ఇదొక కోర్టు రూమ్ డ్రామా అని అర్థమవుతోంది. అయితే ఈ చిత్రంలో ఓ వివాదస్పద చట్టం గురించి చర్చిస్తున్నారని సమాచారం. అదే.. పోక్సో యాక్ట్. మైనర్లపై జరుగుతున్న అత్యాచారాలన్నీ ఈ ఫోక్సో చట్టం పరిధిలోకి వస్తాయి. ఇటీవల కొరియోగ్రాఫర్ జానీ అరెస్టయ్యింది కూడా ఈ కేసులోనే. ఇప్పుడు ఈ కేసు చుట్టూనే కోర్ట్ సినిమా తీరగబోతోందని టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. జానీ మాస్టర్ కేసు వల్ల పోక్సో చట్టం ఏమిటి? అందులో ఏముంది? అనే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ చట్టాన్ని కొంతమంది తమ స్వార్థం కోసం దుర్వినియోగం చేస్తున్నారన్న విమర్శ కూడా ఉంది. దాన్ని సైతం ఈ కథలో చర్చించబోతున్నట్టు తెలుస్తోంది. పోక్సో అనేది చాలా సున్నితమైన విషయం. దాన్ని డీల్ చేయడం అంత తేలిక్కైన సంగతి కాదు. అయితే కొత్త దర్శకుడు జగదీష్ బలమైన స్క్రిప్టు రాసుకొన్నాడని, ఈ కథలో క్లైమాక్స్ అందరినీ కదిలిస్తుందని, అది నచ్చే నాని ఈ సినిమా తీయడానికి ముందుకొచ్చాడని తెలుస్తుంది. ఆ క్లైమాక్స్ నచ్చే నాని ఈ సినిమా చేయడానికి ముందుకు వచ్చాడని టాక్.

## టోక్యోలో ప్రభాస్ ఫ్యాన్స్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పుట్టినరోజును ఫ్యాన్స్ గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయడానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 23న ప్రభాస్ నటించిన పలు చిత్రాలను రీ రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే ఆయన నటించిన 'రాధేశ్యామ్' చిత్రాన్ని టోక్యోలో అభిమానులు ప్రత్యేక షో వేసుకుని వీక్షించారు. అంతే కాదు డార్లింగ్ ప్రభాస్ బర్త్‌డే వేడుకను అడ్వాన్స్‌గా నిర్వహించారు. ఇలా ఓ ఇండియన్ స్టార్ పుట్టినరోజును.. అది కూడా అడ్వాన్స్‌గా నిర్వహించడంతో ఆ దేశంలో ప్రభాస్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'ది రాజా సాబ్' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నాడు ప్రభాస్. ఈ సినిమా తరువాత హను రాఘవపూడి డైరెక్షన్‌లో 'ఫౌజీ' అనే సినిమాలో నటించనున్నాడు. తదుపరి సలార్, కల్కి2 సెట్స్‌లో అడుగుపెడతారని తెలుస్తోంది.

**ఈసారి అభిమానులకు పెద్ద ట్రీటే..**

ప్రభాస్ నటించిన అరడజనకు పైగా సినిమాలు రీ రిలీజ్ చేయనున్నారు. మిస్టర్ పర్ఫెక్ట్, మిర్చి, ఛత్రపతి, ఈశ్వర్, రెబల్, సలార్ చిత్రాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ కానున్నాయి. అక్టోబర్ 19, 20 తేదీల్లో సలార్ పార్ట్ 1 హైదరాబాద్‌లో స్పెషల్ షోలు ప్రదర్శించనున్నారు. 22న మిస్టర్ పర్ఫెక్ట్ చిత్రాన్ని దిల్ రాజు రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ప్రభాస్ పుట్టినరోజున ఆయన హీరోగా పరిచయమైన 'ఈశ్వర్' రీ రిలీజ్ అవుతోంది. ఇప్పటికే ఓసారి రీ రిలీజ్ అయిన 'రెబల్' చిత్రం ఈ 23న మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తుంది. వీటితోపాటు ఛత్రపతి, మిర్చి, సాహో, రాధేశ్యామ్ సినిమాలు స్పెషల్ షోలు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.

## టాలీవుడ్‌లో రిషబ్ మార్క్

'కాంతారా' సినిమాతో జాతీయ గుర్తింపు పొందిన హీరో రిషబ్ శెట్టి. ప్రస్తుతం ఈ సినిమాకి ప్రీక్వెల్ 'కాంతారా చాప్టర్ 1' భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారు. కన్నడ సినిమా ప్రైడ్ గా తెరకెక్కిన 'కాంతారా' జాతీయ అవార్డులను కొల్లగొట్టింది. అలాగే 'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా వైడ్ గా బజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ. తాజాగా ఆయన హనుమాన్ సినిమాకి సీక్వెల్ 'జై హనుమాన్' భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. కాగా ఈ సినిమాలో మెయిన్ లీడ్ అయిన హనుమంతుడి పాత్రల్లో రిషబ్ శెట్టి ఆల్మోస్ట్ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. దీంతో పాటు రిషబ్ ఒక ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థ సినిమాలో మరో రోల్ చేయనున్నట్లు సమాచారం. ఇంతకీ ఆ నిర్మాణ సంస్థ ఏదంటే..

ఒక వైపు పాన్ ఇండియా సినిమాలు చేస్తూ.. మరోవైపు చిన్న కథలను ప్రోత్సహిస్తూ అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంటున్న సంస్థ మైత్రి మూవీ మేకర్స్. కేవలం సినిమాలకే పరిమితం



కాకుండా ఇతర భాషల్లోనూ స్ట్రెయిట్ సినిమాలు చేస్తూ విశిష్ట ఆదరణ సొంతం చేసుకుంటుంది. రీసెంట్ గా మత్తు వదలరా 2 సినిమాతో క్రేజ్ హిట్ అందుకున్న మైత్రి నెక్స్ట డిసెంబర్ లో పుష్ప 2తో రానుంది. అయితే కన్నడ సినిమా గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పిన రిషబ్‌ని ఒక సినిమాలో కాస్ట్ చేసిందట ఈ నిర్మాణ సంస్థ. ప్రస్తుతం తెలుగులో రాబిన్‌హుడ్, హిందీలో జాట్, తమిళంలో గుడ్ బ్యాడ్ అగ్లీ లాంటి భారీ సినిమాలను నిర్మిస్తున్న మైత్రి రిషబ్‌ని ఏ సినిమాలో ఇంకా తెలియాల్సి ఉంది. అయితే రిషబ్ ఈ సినిమాల్లో చేస్తాడా, లేకపోతే మరో ఫ్రెష్ ప్రాజెక్ట్‌లో చేస్తాడో తెలియదు గాని మైత్రి సినిమాకి అయితే సైన్ చేసేశాడు. మరోవైపు యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న జై హనుమాన్ సినిమాని కూడా మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. ఫస్ట్ పార్ట్ హనుమాన్‌ని ప్రైమ్ షో నిర్మాణ సంస్థ నిర్మించగా సెకండ్ పార్ట్‌కి నిర్మాత ఛేంజ్ అయిపోయారు. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్'. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. కోట్లు కలెక్షన్లు రాబట్టింది. పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది. దైవ భక్తి మెండుగా ఉండే రిషబ్ శెట్టికి ప్రశాంత్ 'జై హనుమాన్' స్టోరీ నేరేట్ చేశాడు. కథ నచ్చిన రిషబ్ హనుమాన్ రోల్ చేయడానికి సానుకూలంగా స్పందించటమే కాక ఓకే కూడా చెప్పేశాడట.

## రుక్మిణి.. యమ బిజీబిజీ

ప్రస్తుతం సౌత్ సినీ ఇండస్ట్రీలో బాగా వినిపిస్తున్న పేరు రుక్మిణి వసంత్. గత సంవత్సరం కన్నడలో వచ్చిన సప్తసాగరాలు దాటి సినిమాతో మంచి పేరు దక్కించుకున్న ఈ ముద్దుగుమ్మ ఆ సినిమాలో నటనకు, అందానికి కుటుంబ ప్రేక్షకులు, యూత్ బాగా కనెక్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో తన మాతృభాష కన్నడతో పాటు తమిళ, తెలుగు భాషల్లో వరుస ఛాన్సులు సంపాదించింది. ప్రస్తుతం కన్నడంలో శివరాజ్ కుమార్‌తో, శ్రీ మురళిలతో , తమిళనాట విజయ్ సేతుపతి, శివ కార్తికేయన్ సినిమాల్లో, తెలుగులో నిఖిల్ అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ ఎక్కువగా సాంప్రదాయ దుస్తులనే ధరిస్తూ ఉంటుంది. ఎప్పుడో రేర్‌గా గ్లామర్ ట్రీట్ ఇస్తుంది. తాజాగా ఈ కన్నడ కస్తూరి రుక్మిణి వసంత్ అలాంటి ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయగా బాగా ట్రెండింగ్ అవుతున్నాయి. మీరూ వీక్షించండి మరి.

## జయం రవి దర్శకత్వం.. యోగిబాబు హీరో

**భలే కాంబినేషన్**

ఓ ఆసక్తికరమైన కాంబినేషన్‌కు తెర లేసింది. తమిళ అగ్ర నటుడు జయం రవి దర్శకుడిగా మారుతున్నట్లు తమిళనాట వార్తలు బాగా హల్చల్ చేస్తున్నాయి. ఈ సినిమాలో ప్రముఖ కమెడియన్ యోగిబాబు హీరోగా నటించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం జయం రవి, ప్రియాంకా మోహన్ జంటగా నటించిన చిత్రం బ్రదర్ దీపావళి సందర్భంగా మరో వారం రోజుల్లో థియేటర్లలోకి రానుండగా ఆ తర్వాత ఓ నాలుగైదు ఇంట్రెస్టింగ్ కాంబినేసన్‌లు జయం రవి లిస్టులో ఉన్నాయి. అవి పూర్తయ్యాక వచ్చే సంక్రాంతికి గానీ ఉగాదికి గాని జయం రవి దర్శకుడిగా తెరకెక్కించే సినిమా పట్టాలెక్కనున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలాఉండగా జయం రవి కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో హీరో జయం రవి నటించనున్నట్టు కోలీవుడ్ సమాచారం. ఈ విషయంపై సంప్రదింపులు



జరుపుతున్నట్టు తెలుస్తోంది. జయం రవికి కొన్ని కథలు వినిపించగా, వాటిలో ఒక దాన్ని ఖరారు చేసి ఈ ప్రాజెక్టుపై త్వరలోనే ఓ అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు సమాచారం. ప్రస్తుతం జయం రవి 'జీనీ', 'కాదలిక్క నేరమిల్లై' చిత్రాలు పూర్తి చేసిన తర్వాత దర్శకుడు గణేష్ బాబు దర్శకత్వంలో ఓ చిత్రంపై, వెట్రిమారన్‌తో చిత్రాలు ఉన్నాయి

## 91 ఇన్నింగ్స్‌ల్లో 33 సగటు..
## రాహుల్‌ను పక్కన పెట్టేయాల్సిందే..?

సుదీర్ఘ ఫార్మాట్‌లో కేఎల్ రాహుల్ కెరీర్ ప్రశ్నార్థకం కానుంది. న్యూజిలాండ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన రాహుల్.. రెండో ఇన్నింగ్స్‌లో 12 పరుగులతో నిరాశపరిచాడు. దాంతో, పుణేలో జరుగబోయే రెండో టెస్టుకు అతడు జట్టులో ఉండడం సందేహాలు నెలకొన్నాయి. ఎందుకంటే.. 91 ఇన్నింగ్స్‌లు ఆడిన అతడు సొంత గడ్డపై చెలరేగి ఆడుతాడనుకంటే కివీ బౌలర్ల ఉచ్చులో పడి వికెట్ పారేసుకున్నాడు. మరోవైపు టెస్టుల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న రాహుల్ సగటు 33.98 మాత్రమే ఉండడం అతడి వైఫల్యానికి నిదర్శనం అంటున్నాడు మాజీ ఆటగాడు మనోజ్ తివారీ విదేశీ పర్యటనల్లో ముఖ్యంగా ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలో రాహుల్ నాలుగైదు చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్‌లు ఆడాడు. సీనియర్ అయిన అతడిని నవంబర్‌లో ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకోసం తీసుకోవాలనే ఉద్దేశంతో మళ్లీ జట్టులోకి తీసుకున్నారు. అయినా రాహుల్ ఆట మారలేదు. బంగ్లాదేశ్‌పై పెద్దగా రాణించని రాహుల్.. కివీస్‌పై కూడా కష్ట సమయంలో కొండంత అండగా నిలుస్తాడనుకుంటే తీవ్రంగా నిరాశపరిచాడు. దాంతో, అతడి బదులు రంజీల్లో ఇరగదీస్తున్న అభిమన్యు ఈశ్వర్‌ను ఆడించాలని మనోజ్ తివారీ అభిప్రాయ పడుతున్నాడు. 'టెస్టుల్లో రాహుల్ గణాంకాలు నిరాశపరిచేలా ఉన్నాయి. 91 ఇన్నింగ్స్‌ల్లో అతడిది 33.98 సగటు అంతే. అయితే.. దేశవాళీలో నిలకడగా రాణిస్తున్న ఆటగాళ్లు ఎందరో ఉన్నారు. టెస్టుల్లో 4వ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ ఏ తరహాలో ఆడాడో చూశాం. ఇక.. అభిమన్యు ఈశ్వరన్ కూడా గొప్ప ఆటగాడే. అతడికి ఓపెనర్ ట్యాగ్ ఇవ్వొచ్చు. అభిమన్యు ఒక స్పెషలిస్ట్ ఓపెనర్. గత పది ఇన్నింగ్స్‌ల్లో అతడు కనీసం ఐదారు సెంచరీలు కొట్టి ఉంటాడు. అందుకని మిడిలార్డర్‌లో రాహుల్ బదులు అభిమన్యను ఆడిస్తే మేలు' అని తివారీ వెల్లడించాడు.

**రోహిత్ సేనకు గర్వభంగం...**

సొంతగడ్డపై ఎదురులేని టీమిండియాకు దిమ్మదిరిగే షాకిచ్చింది న్యూజిలాండ్. చిన్నస్వామి స్టేడియంలో ఆల్‌రౌండ్ షోతో భారత్‌ను 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్.. అనంతరం 107 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. దాంతో, బంగ్లాదేశ్‌పై టెస్టు సిరీస్ వైట్‌వాష్ చేసిన రోహిత్ సేనకు గర్వభంగం అయింది.

## రెండో టెస్టుకు స్క్వాడ్‌లో స్పిన్ ఆల్‌రౌండర్

తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో అసమాన పోరాటం కనబరిచిన భారత జట్టు ఓటమి తప్పించుకోలేకపోయింది. ఐదో రోజు భారత బౌలర్లు రెండే రెండు వికెట్లు తీయగా న్యూజిలాండ్ 8 వికెట్లతో చిరస్మరణీయ విజయం సాధించింది. ఇక సిరీస్ సమం చేయాలంటే పుణేలో రోహిత్ సేన చెలరేగాల్సిందే. అందుకని రెండో మ్యాచ్ కోసం స్క్వాడ్‌లో టీమిండియా ఓ మార్పు చేసింది. చిన్నస్వామి స్టేడియంలో భారత జట్టు న్యూజిలాండ్ చేతిలో చిత్తుగా ఓడడంతో సెలెక్టర్లు కండ్లు తెరిచారు. స్క్వాడ్‌లో మార్పుకు తెరతీస్తూ స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఎంపిక చేశారు. రంజీ ట్రోఫీలో తమిళనాడుకు ఆడుతున్న సుందర్ త్వరలోనే జట్టుతో కలుస్తాడని బీసీసీఐ ఆదివారం సాయంత్రం వెల్లడించింది. చివరి రెండు టెస్టులకు భారత్ 16 మంది బృందంతో కొనసాగనుందని బోర్డు స్పష్టం చేసింది.

భారత స్క్వాడ్ : రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, సిరాజ్, బుమ్రా(వైస్ కెప్టెన్) ఆకాశ్ దీప్.

**ఆ ఇద్దరి విధ్వంసంతో..**

బెంగళూరు టెస్టులో టాస్ గెలిచి 46 పరుగులకే ఆలౌట్ అయిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో 462 పరుగులతో రాణించింది. కివీస్ బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వని సర్ఫరాజ్ ఖాన్(150), రిషభ్ పంత్(99)లు విధ్వంసక ఇన్నింగ్స్ ఆడారు. అంతకుముందు మూడో రోజు కెప్టెన్ రోహిత్ శర్మ(52), విరాట్ కోహ్లీ(70)లు తమ తడాఖా చూపించారు.

అయితే.. నాలుగో రోజు ఆఖరి సెషన్‌లో కొత్త బంతితో విలియం ఓరూర్కీ మాయ చేశాడు. వరుసగా పంత్, రాహుల్, జడేజాలను ఔట్ చేసి భారత్‌ను దెబ్బకొట్టాడు. అనంతరం మ్యాట్ హెన్రీ చెలరేగడంతో టీమిండియా రెండో ఇన్నింగ్స్ 462 వద్ద ముగిసింది. 107 పరుగుల లక్ష్యాన్ని కివీస్ 2 వికెట్లు కోల్పోయి ఛేదించి సిరీస్‌లో ముందంజ వేసింది. ఇరుజట్ల మధ్య అక్టబోర్ 24వ తేదీన రెండో టెస్టు పుణేలో జరుగనుంది.

## తొలి ట్రిపుల్ సెంచరీ వీరుడా..
## హ్యాపీ బర్త్ డే



నజఫర్‌గఢ్ నవాబ్.. ఈ పేరు వింటే చాలు తొలి బంతి నుంచి బౌండరీలు బాదే వీరుడు గుర్తుకొస్తాడు. క్రీజులో ఠీవీగా నిల్చొని అలవోకగా భారీ సిక్సర్లు బాదే యోధుడు.. భయమెరుగని విధ్వంసక ఆటగాడు మదిలో మెదులుతాడు. అతడే.. వీరేంద్ర సెహ్వాగ్. టీమిండియా డాషింగ్ ఓపెనర్‌గా కోట్లాదిమంది మనసులు గెలిచిన వీరూ ఆదివారం 46వ వసంతంలో అడుగుపెట్టాడు.

తన సుడిగాలి బ్యాటింగ్‌తో ప్రపంచస్థాయి బౌలర్లకు నిద్రలేని రాత్రలు మిగిల్చిన వీరూ ఆదివారం పుట్టిన రోజు సంబురాలు చేసుకున్నాడు. ఈ సందర్భంగా సెహ్వాగ్‌కు మాజీ ఆటగాళ్లు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టారు. 'హ్యాపీ 46 బర్త్ డే వీరూ.. 46 అంటే.. 4, 6 అని. నీ బ్యాటింగ్‌కు అద్దం పట్టేలా అలా చెప్పాను. నీ షాట్ల వలే ఈ ఏడాది కూడా విధ్వంసకంగా సాగాలని మనసారా కోరుకుంటున్నా' అని సచిన్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టాడు.



భారత జట్టు తొలి టీ20 వరల్డ్ కప్(2007) గెలిచిన జట్టులో సభ్యుడైన సెహ్వాగ్ ఆ తర్వాత కీలక ఆటగాడిగా ఎదిగాడు. 2002లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ విజయంలో ముఖ్య భూమిక పోషించాడు. ఇక 2011లో స్వదేశంలో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో వీరూ చెలరేగి ఆడాడు. ధోనీ సారథ్యంలో వన్డే వరల్డ్ గెలుపొందిన జట్టులో సెహ్వాగ్ పాత్ర మరువలేనిది.

వీరూ రికార్డులు ఇవి..

1. పాకిస్థాన్‌పై వన్డేల్లో అరంగేట్రం చేసిన వీరూ.. వన్డేల్లో డబుల్ సెంచరీ కొట్టిన రెండో ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. సచిన్ తర్వాత వీరూ ఈ ఘనత సాధించాడు. 2011లో వెస్టిండీస్ బౌలర్లను ఉతికేస్తూ 219 పరుగులతో చరిత్రకెక్కాడు.
2. సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ దూకుడుగా ఆడిన సెహ్వాగ్ దేశం తరఫున తొలి ట్రిపుల్ సెంచరీ కొట్టేశాడు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై ముల్తాన్ టెస్టులో శివాలెత్తిపోయిన వీరూ 309 పరుగులతో రికార్డులు బద్ధలు కొట్టేశాడు. అనంతరం 2008లో దక్షిణాఫ్రికాపై కూడా చెలరేగిన ఈ చిచ్చరపిడుగు మరోసారి మూడొందలు (319) బాదేశాడు.
3. వన్డేల్లో 8,586 పరుగులు.. టెస్టుల్లో 8,273 రన్స్ సాధించాడు. టెస్టుల్లో 23 శతకాలు బాదిన ఈ విధ్వంసక హిట్టర్.. వన్డేల్లో 15 సెంచరీలతో చెలరేగాడు.
4. ఓపెనర్‌గా తన ముద్ర వేసిన సెహ్వాగ్.. సచిన్‌తో కలిసి 3,919 పరుగులు జోడించాడు.



## ధోనీ మాకే చెప్పలేదు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ అంటే గుర్తుకొచ్చే గొప్ప ఆటగాళ్ల జాబితాలో మహేంద్ర సింగ్ ధోనీ పేరు ముందు వరుసలో ఉంటుంది. తన ఆటతో, తన మేనియాతో ఐపీఎల్‌కు పిచ్చి క్రేజ్ తెచ్చాడు మహీ భాయ్. అంతేనా చెన్నై సూపర్ కింగ్స్‌ను ఏకంగా ఐదుసార్లు చాంపియన్‌గా నిలిపిన వీరుడు అతడు. అయితే.. 18వ సీజన్‌లో ధోనీ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ ఆడినా అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగుతాడా? అందుకు బీసీసీఐ అనుమతిస్తుందా? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఒకింత ఆసక్తి రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ధోనీని అట్టిపెట్టుకోవడంపై ఆయన ఏం అన్నాడంటే..? తన మార్క్ కెప్టెన్సీతో చెన్నై జట్టుకు వన్నె తెచ్చిన ధోనీ 17వ సీజన్‌తో కెప్టెన్‌గా వైదొలిగాడు. వికెట్ కీపర్‌గానే కొనసాగుతూ ఫినిషర్‌గా తన ముద్ర వేశాడు. అయితే.. 18వ సీజన్‌లో ధోనీ అన్‌క్యాప్డ్‌గా ఆడుతాడు? అనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పష్టత ఇచ్చాడు. 'మేము కూడా ధోనీ సీఎస్కే తరఫున ఆడాలని కోరుకుంటున్నాం. కాన, ఆ విషయంపై ధోనీ ఓ నిర్ణయానికి రావాలి. ధోనీని రిటైన్ చేసుకుంటామా? లేదా? అనే విషయాన్ని అక్టోబర్ 31వ తేదీలోపు వెల్లడిస్తాను. మహీ వచ్చే సీజన్ కచ్చితంగా ఆడుతాడని మేము ఆశిస్తున్నాం' అని విశ్వనాథన్ ఓ ప్రకటనలో తెలిపాడు. 18వ సీజన్ మెగా వేలానికి ముందు ప్రతి జట్టు ఆరుగురిని మాత్రమే అట్టిపెట్టుకోవాలని బీసీసీఐ ఇప్పటికే ఫ్రాంచైజీలకు చెప్పింది. దాంతో, పలు జట్లు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకోవాలని భావిస్తున్నాయి.

## న్యూజిలాండ్ పొట్టి ట్రోఫీ కల సాకారం

**ఫైనల్లో దక్షిణాఫ్రికా చిత్తు..**

తొలి సీజన్ నుంచి ఊరిస్తున్న మహిళల టీ20 వరల్డ్ కప్‌ను న్యూజిలాండ్ కొల్లగొట్టింది. ఎట్టకేలకు మూడో ప్రయత్నంలో కివీస్ పొట్టి కప్‌ను ఒడిసి పట్టి చాంపియన్‌గా అవతరించింది. ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఫైనల్లో నిరుడు రన్నరప్ దక్షిణాఫ్రికా (%వాశీబ్ష్ర ాటతీఅఝ%)ను చిత్తుగా ఓడించి టైటిల్ ఎగరేసుకుపోయింది. ఐసీసీ ట్రోఫీల్లో సఫారీలకు అందని ద్రాక్షలా మిగిలిన ట్రోఫీని కివీస్ గద్దలా తన్నుకుపోయింది. 159 పరుగుల భారీ ఛేధనలో అమేలియా కేర్(24/3) విజృంభణతో సఫారీ జట్టు ఒత్తిడిలో పడిపోయింది. కెప్టెన్ లారా వొల్వార్డ్(33) మినహా ఏ ఒక్కరూ స్థాయికి తగ్గట్టు ఆడలేదు. టెయిలెండర్లు పోరాడినా జట్టు తొలి టైటిల్ కలను నిజం చేయలేకపోయారు.

ఐసీసీ ట్రోఫీ ఫైనల్లో దక్షిణాఫ్రికాకు మరోసారి గుండెకోత. జూన్ 30వ తేదీన భారత పురుషుల జట్టు చేతిలో ఎడెన్ మర్క్‌రమ్ సేన ఓటమిపాలై తొలి కప్‌ను చేజార్చుకుంది. ఇప్పుడు దక్షిణాఫ్రికా మహిళల జట్టు సైతం ఆఖరి మెట్టుపై తడబడి మరోసారి రన్నరప్‌గా వెనుదిరిగింది.




మొదట బౌలింగ్‌ల్ విఫలమైన సఫారీ జట్టు అనంతరం బ్యాటింగ్‌లోనూ తడబడింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 159 పరుగుల ఛేదనలో కెప్టెన్ లారా వొల్వార్డ్(33), తంజిమ్ బ్రిట్స్(17)లు ధాటిగా ఆడారు. రన్‌రేటు 7కు తగ్గకుండా ధనాధన్ ఆడారు. దాంతో, సఫారీ జట్టు 6 ఓవర్లకు వికెట్ కోల్పోకుండా 47 పరుగులు పిండుకుంది.

**రెండు వికెట్లతో..**

పవర్ ప్లే తర్వాతి ఓవర్లో తంజిమ్ భారీ షాట్‌కు ప్రయత్నించి బౌండరీ వద్ద గ్రీన్‌కు చిక్కింది. అలా 51 వద్ద సఫారీల తొలి వికెట్ పడింది. అమేలియా కేర్ 10వ ఓవర్లో మొదట లారాను .. ఆఖరి బంతికి డేంజరస్ అనెకె బొస్చ్(9)ను పెవిలియన్ పంపి సఫారీలను ఒత్తిడిలో పడేసింది. ఆ సమయంలో బాధ్యతగా ఆడాల్సిన మరినే కాప్(8), నడినె డిక్లెర్క్(6)లు దంచబోయి వికెట్ పారేసుకున్నారు. అంతే.. 77 పరుగులకే సగం మంది డగౌట్ చేరారు. ఇక.. జట్టును గెలిపించాల్సిన బరువు టెయిలెండ్ల మీద పడింది.




కానీ, వరుసగా వికెట్లు తీసిన కివీస్ బౌలర్లు దక్షిణాఫ్రికాను ఓటమి అంచుల్లోకి నెట్టారు.

**దంచేసిన అమేలియా, హల్లిడే**

న్యూజిలాండ్ భారీ స్కోర్ చేసింది. తొలి కప్ కలను నిజం చేసుకొనే దిశగా ప్రత్యర్థి దక్షిణాఫ్రికాకు పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓపెనర్ సుజీ బేట్స్(32) గట్టి పునాది వేయగా కివీస్ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 43 పరుగులు చేసింది. అనంతరం సూజీ, కెప్టెన్ సోఫీ డెవిన్(6)లు తొందరగానే ఔట్ అయినా.. ఆల్‌రౌండర్ అమేలియా కేర్(43), బ్రూకే హల్లిడే(38)లు దంచి కొట్టారు. సఫారీ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ చకచకా డబుల్స్, బౌండరీలు సాధించింది.

వీళ్ల జోరుతో 15వ ఓవర్లో న్యూజిలాండ్ స్కోర్ 100 దాటింది. నాలుగో వికెట్‌కు 57 పరుగులు కలిపిన ఈ జోడీని ట్రయాన్ విడదీసింది. డేంజరస్ హల్లిడే వికెట్ పడడంతో సఫారీ జట్టు ఊపిరి పీల్చుకుంది. కానీ, లాబా వేసిన 19వ ఓవర్ తొలి రెండు బంతుల్ని బౌండరీకి పంపిన అమేలియా జట్టు స్కోర్ 140 దాటించింది. ఆఖరి ఓవర్లో మ్యాడీ గ్రీన్(12 నాటౌట్) సిక్సర్ బాదేసింది. దాంతో, కివీస్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609